RNI: TEL TEL /2019/12836

# అభ్యుదయం

The Pride of Telugu national daily





Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263

ఆంధ్రప్రదేశ్:- 9885426263



పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ గురువారం 03- 9- 2026 సంపుటి : 6 సంచిక : 208 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00




వివరాలు 2లో

## మొక్కలే మానవుడి జీవిత నేస్తాలు

- రాబోయే 20 ఏళ్లలో ఏపీ పచ్చగా కళకళలాడుతుంది
- పిల్లలకు మొక్కలు నాటడం, పెంపకం అలవాటు చేయాలి
- ఏపీ గ్రీన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ కొణిదల నాగబాబు

## ఉబర్‌లో 3,300 మంది ఉద్యోగుల తొలగింపు

- కంపెనీ పునర్వ్యవస్థీకరణే కారణమన్న సీఈవో
- 30 వేలకు పడిపోనున్న ఉద్యోగుల సంఖ్య
- మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 10 శాతానికి సమానం

2లో




# నాలుగు తలలతో బుసకొడ్తున్న అనుముల నాగుపాము పాలన ఇది!




- ప్రో మాక్స్.. అల్ట్రా మాక్స్.. ఐమాక్స్..
- ఆర్థిక విధ్వంసం.. సామాజిక సంక్షోభం.. సాంస్కృతిక
- విద్రోహం.. ఇదే వెయ్యి రోజుల పాలన
- కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్ణాల వేదన
- అభయ'హస్తం'.. శతాబ్దపు అతిపెద్ద మోసం
- రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వరెస్ట్ ప్రభుత్వమిది
- వెయ్యి రోజులు క్రిమినల్ వేస్ట్.. జీరో వాల్యూ
- రైతులు, నిరుద్యోగులు, మహిళలకు ద్రోహం
- జాబులు నింపుమంటే జేబులు నింపుకొంటుండ్రు
- వాటాల కోసం మంత్రులు, ముఖ్యమంత్రి కొట్లాట
- ఇది అచ్చ కాంగ్రెస్ కాదు.. లుచ్చా కాంగ్రెస్
- కేసీఆర్ రిజైన్ చేస్తే నీ ఢిల్లీ పార్టీయే భయపడ్డది
- నువ్వు తట్టుకుంటవా.. ఎగవేతల రేవంత్‌రెడ్డీ?
- దందాలకు అడ్డాగా ముఖ్యమంత్రి నివాసం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం
- రేవంత్ వెయ్యి రోజుల పాలనపై చార్జ్‌షీట్ విడుదల

హైదరాబాద్,**అభ్యుదయం** : ప్రజాపాలన పేరిట అన్ని వర్గాలను పీడిస్తూ, కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన.. రాష్ట్ర ప్రజలకు అంతులేని వేదనను మిగిల్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 6 గ్యారెంటీలకు ఘోరీ కట్టి, 13 డిక్లరేషన్లకు పాతరేసి, 420 హామీలకు మంగళంపాడి.. తొండి మాటలు, మొండి చేతు లు, శిఖండి పాలనతో ప్రజానీకాన్ని వంచిస్తు న్నదని ఆయన మండిపడ్డారు.

'2023 డిసెంబర్7న మొదలైన దండయాత్ర నేటికి వెయ్యి రోజులైంది, ఈ వెయ్యి రోజులు క్రిమినల్ వేస్ట్.. ఈ ప్రభుత్వానికి జీరో వ్యాల్యూ.. ఆర్థిక విధ్వంసం, సామాజిక సంక్షోభం, సాంస్కృతిక విద్రోహం తప్ప జరిగిందేమీ లేదు.. అన్నిరంగాల్లో అట్టర్‌ఫ్లాప్ అయి భ్రష్టు పట్టించిన వరస్ట్ ప్రభుత్వమిది' అని నిప్పులుచెరిగారు. బుధవారం తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనపై కేటీఆర్ చార్జ్‌షీట్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభయహస్తం.. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం అని విమర్శించారు. ఇండ్లు కూల్చుడు.. భూములు కొల్లగొట్టుడు కాంగ్రెస్ పాలనలో హైడ్రా పేరుతో అరాచకం సాగిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. అనుముల అనుయాయులు, అన్నదమ్ములు, పొంగులేటి తాబేదార్లు భూములు, వనరులను కొల్లగొడుతున్నారని, 22-ఏ పేరుతో కోట్లాది ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను హింసిస్తున్నారని విరుచుకుపడ్డారు.

మిగతా 2లో

## నాపై చర్యలు తీసుకునే ముందు రేవంత్ సంగతి చూడండి



వివరాలు 2లో

- పదేళ్ళు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు
- రెడ్లకో న్యాయం..బిసిలకో న్యాయమా
- ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలతో కొండా సురేఖ భేటీ
- మీడియా ముందు సంచల వ్యాఖ్యలు

మిగతా 2లో

గొల్లగుప్పలో

## మలేరియాతో బాలిక మృతి

- గ్రామస్థులందరికీ ఆరోగ్య పరీక్షలు చేండి
- అధికారులకు డిప్యూటి సిఎం పవన్ ఆదేశం



## కాంగ్రెస్‌లో కొత్తవాళ్ల పెత్తనాన్ని సహించబోను



2లో

- కాంగ్రెస్‌ను కొందరు కబ్జా చేయాలని చూస్తున్నారు
- నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం కాదు
- కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

# తెలంగాణ విమానాశ్రాయాలను త్వరగా పూర్తి చేయండి

కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం రేవంత్ భేటీ





న్యూఢిల్లీ,**అభ్యుదయం**

తెలంగాణలో ఆదిలాబాద్, మామూనురు (వరంగల్) విమానాశ్రయాల పనులు వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో.. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. మామూనురు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి

మిగతా 2లో



## తమ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేయలేకపోయాం

- బడ్జెట్ లేదు.. అందుకే చేయలేదు
- అంగీకరించిన మంత్రి పొంగులేటి
- బీఆర్ఎస్ ప్రభుత్వం మంచి చేసింది
- వారి పథకాలను కొనసాగిస్తున్నం
- సచివాలయంలో మంత్రి ప్రెస్‌మీట్

2లో

## గొల్లగుప్పలో మలేరియాతో బాలిక మృతి

అమరావతి,సెప్టెంబర్2 పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్పలోని గ్రామస్తులందరికీ తక్షణం వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. గ్రామస్తులకు పంపిణీ చేసిన మలేరియా మందులను ల్యాబ్‌కు పంపాలని సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేసి.. బాలిక (7) మృతి ఘటనపై ఆరా తీశారు. అలాగే ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండో తరగతి చదువుతున్న బాలిక మృతిపై ఆయన విచారం వ్యక్తం చేశారు. బాలిక కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలో ప్రత్యేక వైద్య బృందంతో పర్యవేక్షణ కొనసాగుతోందని డిప్యూటీ సీఎంకు జిల్లా కలెక్టర్ వివరించారు. మలేరియా నివారణ కోసం మాత్రలు తీసుకున్న 53 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో పలువురు అనారోగ్యం బారిన పడ్డారు. దీంతో తెలంగాణలోని భద్రాచలంతోపాటు లక్ష్మీపురంలో వారంతా చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. అలాగే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని అదేశించిన సంగతి తెలిసిందే.గొల్లగుప్పలో 74 మందికి మలేరియా నివారణ కోసం క్లోరోక్విన్ ట్యాలబెట్లు పంపిణీ చేశారు. వీటి వల్ల పలువురు అస్వస్థతకు గురయ్యారు. ఈ ట్యాలబెట్ వికటించి.. విద్యార్థి జమున (7) మృతి చెందిన సంగతి తెలిసిందే.

## మొక్కలే మానవుడి జీవిత నేస్తాలు

చిలకలూరిపేట, పెద్ద బాలశిక్షలో చెప్పినట్లు పది బావులు ఒక చెరువులతో సమానం. పది చెరువులు ఒక మంచి నీటి సరస్సుతో సమానం. పది సరస్సులు ఒక బిడ్డతో సమానం. అలాంటి పది మంది ఉత్తమ బిడ్డలతో సమానం ఓ చెట్టు. పర్యావరణంలో వచ్చే మార్పులను, మన జీవన విధానాన్ని, జీవన ప్రమాణాలను పెంచే గొప్ప శక్తి చెట్లకు ఉంద'ని ఏపీ గ్రీన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు అన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం ఇవ్వడానికి సమష్టిగా మొక్కలు నాటి, వాటి సంరక్షణలో పాలు పంచుకుందాం అని పిలుపునిచ్చారు. చిలకలూరి పేటలోని ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్ హైస్కూలులో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీ గ్రీన్ సొసైటీ ఆధ్వర్యంలో 'వన క్షేమం -- జన క్షేమం' కార్యక్రమంలో భాగంగా నాగబాబు ఆధ్వర్యంలో స్కూలు పిల్లల సమక్షంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నాగబాబు మాట్లాడుతూ సమాజానికి ఏదైనా చేయాలనే తపతో మొక్కలను పెంచడం, వాటి వల్ల వచ్చే ప్రయోజనాలను చిన్నారులకు ఎన్నో విషయాలు చెప్పేవాడిని. నా మీద నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తూ రాష్ట్రం పచ్చగా కళకళలాడేలా చేయాలన్నదే నా లక్ష్యం. బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి అధికారిక కార్యక్రమం చిన్నారులతో చేయడం ఆనందంగా ఉంది.

## కాంగ్రెస్‌లో కొత్తవాళ్ల పెత్తనాన్ని సహించబోను

హైదరాబాద్,సెప్టెంబర్ 2 మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన కొందరు కాంగ్రెస్‌ను కబ్జా చేసి అధికారం చెలాయించాలని చూస్తున్నారని ఆరోపించారు. అలాంటి ప్రయత్నాలను తాను చూస్తూ ఊరుకోబోనని హెచ్చరించారు. తెలంగాణలో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి లక్షలాది మంది అభిమానులు ఉన్నారని రాజ్‌గోపాల్ రెడ్డి అన్నారు.

తాము వైఎస్సార్ నిజమైన శిష్యులమని పేర్కొన్నారు. వైఎస్సార్ స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం ఆయన ఆశయాల సాధన కోసం పనిచేస్తానని, వైఎస్సార్‌ను ఎప్పటికీ మరచిపోబోనని అన్నారు. ఎంతమంది కుట్రలు చేసినా, బెదిరింపులకు పాల్పడినా తాను భయపడేది లేదన్నారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్‌ను నమ్ముకున్న నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరగకుండా చూస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద ఎత్తున 'సీఎం.. సీఎం' అంటూ నినాదాలు చేశారు

దీనిపై స్పందించిన రాజ్‌గోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 'నన్ను సీఎం.. సీఎం అని పిలుస్తున్నారు. ఆ సమయం గనక వస్తే.. దాన్ని బ్రహ్మదేవుడు కూడా ఆపలేడు' అని అన్నారు.

### తెలంగాణ విమానాశ్రయాలను
## త్వరగా పూర్తి చేయండి



ఇచ్చామని కేంద్రమంత్రికి.. సీఎం రేవంత్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మెయిం టెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హా లింగ్) వసతులు ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.ఆదిలాబాద్‌లో రన్ వే ఫైలైజ్‌కు సంబంధించి రక్షణ, పౌర విమానయన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ వెల్లడించారు. ఆ పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తామని రామ్మోహన్ తెలిపారు. తెలంగాణలో ఛాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌కు.. సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. టెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. హుస్సేన్ సాగర్‌లో సీ ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని పౌర విమానయాన శాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేశ్ షెట్కార్, ఎం.అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నాపై చర్యలు తీసుకునే ముందు
# రేవంత్ సంగతి చూడండి

హైదరాబాద్,సెప్టెంబర్2 నాపై చర్యలు తీసుకునే ముందు సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌పై సురేఖ డైరెక్ట్ అటాక్ చేశారు. ఢిల్లీలో హైకమాండ్‌ను కలిసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదేళ్లు సీఎం అని తనే చెప్పుకుంటున్నాడు. అది ఎంత వరకు సమంజసమన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో ఇతర శాఖ మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయి. సీఎంపై మంత్రులు, నేతలు కూడా తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు తనని రాజీనామా చేయమని, మరొకటిగాని నాకు ఎవరు చెప్పలేదు. హైకమాండ్‌కు రాతపూర్వకంగా అన్ని వివరాలు తెలియజేశానని తెలిపారు. నా బిడ్డ మాట్లాడితే నాకెందుకు శిక్ష వేస్తారు. రెడ్లలో ఎంతో మంది అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారిపై ఎందుకు చర్యలు తీసుకోరని ప్రశ్నించారు. బీసీకి ఒక న్యాయం ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. అంతా

సద్దుమణిగింది అనుకునే తరుణంలో సురేఖ వ్యాఖ్యల అంతరార్ధం ఏటంటనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతున్నది. ఢిల్లీలో రాజీ మంత్రం బెడిసికొట్టడం వల్లే ఆమె ఇలా మాట్లాడుతుందే మోనని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు. మరోవైపు సురేఖపై అధిష్ఠానానికి సీఎం నివేదికను అందజేశారు. సాధ్యమైనంత త్వరగా ఆమె చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. ఈరోజే కొండా సరేఖపై హైకమాండ్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపురావడంతో ఢిల్లీకి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. పలువురు పార్టీ పెద్దలతో భేటీ అవుతున్నారు.



ఇందులో భాగంగా బుధవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మంత్రి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సురేఖ మాట్లాడుతూ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశానని.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడలేదని అన్నారు. అధిష్ఠానం ఏం చేస్తుందో వేచిచూస్తున్నట్లు తెలిపారు. రాజీనామా చేయాలని తనను కోరలేదని చెప్పారు. బీసీ అయిన తనకు ఒక న్యాయం.. ఇతర సామాజికవర్గాలకు మరో న్యాయం పాటిస్తారా అని కొండా సురేఖ ప్రశ్నించారు. కేబినెట్‌లో ఉన్న ఇతర సామాజికవర్గాల నేతలపై పెద్దఎత్తున అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. వాటన్నింటికీ ఏం సమాధానం చెబుతారని.. ఎలాంటి చర్యలు తీసుకుంటారని అడిగారు. అన్ని అంశాలపై ఇప్పటికే ఖర్గే, రాహుల్, ప్రియాంక సహా అధిష్ఠాన పెద్దలందరికీ రాతపూర్వకంగా తెలియజేసినట్లు చెప్పారు. సీఎం రేవంత్‌పై అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పదేళ్లు తానే సీఎం అని రేవంత్ ఎలా చెబుతారని ప్రశ్నించారు. అన్ని విషయాలనూ పరిగణనలోకి తీసుకోవాలని ఖర్గేకు చెప్పినట్లు మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## ఉబర్‌లో 3,300 మంది ఉద్యోగుల తొలగింపు

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2: ప్రముఖ అంతర్జాతీయ క్యాబ్ సేవల దిగ్గజం 'ఉబర్ టెక్నాలజీస్' తన ఉద్యోగులకు భారీ షాక్ ఇచ్చింది. సంస్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా సుమారు 3,300 మంది సిబ్బందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇది కంపెనీ మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 10 శాతానికి సమానం. ఈ మేరకు సంస్థ సీఈవో దారా ఖోస్రోషాహి ఉద్యోగులకు ఈ-మెయిల్ ద్వారా అధికారిక సమాచారం అందించారు. సంస్థలో నిర్వహణ స్థాయిలను తగ్గించి, పనితీరును మరింత మెరుగుపరిచేందుకు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సీఈవో వెల్లడించారు. ఇటీవలి కాలంలో అనవసరమైన విభాగాలు, అదనపు మేనేజ్‌మెంట్ స్థాయిలు పెరిగాయని, ప్రస్తుత పరిస్థితుల్లో వాటి అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. రైడ్ షేరింగ్, డెలివరీ, రోబోట్యాక్సీ వంటి కీలక వ్యాపార విభాగాల్లో పెట్టుబడులను సమీక్షించనున్నట్లు వివరించారు. ఈ లేఆఫ్‌ల ప్రభావం 20 శాతం మంది మేనేజర్లతో పాటు, ఇతర స్థాయిల సిబ్బందిపై కూడా ఉంటుందని కంపెనీ పేర్కొంది. ఉద్యోగుల తొలగింపుతో పాటు, ఉబర్ తన రిమోట్ వర్క్ విధానానికి దాదాపు స్వస్తి పలికింది. భవిష్యత్తులో కేవలం ఒక శాతం మంది ఉద్యోగులకు మాత్రమే ఇంటి నుండి పనిచేసే అనుమతి ఉంటుందని, మిగిలిన వారంతా తప్పనిసరిగా కార్యాలయాల నుంచే విధులు నిర్వహించాలని ఆదేశించింది. ఈ లేఆఫ్‌ల అనంతరం ఉబర్ మొత్తం ఉద్యోగుల సంఖ్య 30 వేలకు పరిమితం కానుంది. తద్వారా సంస్థ సిబ్బంది సంఖ్య తిరిగి 2021 నాటి స్థాయికి చేరుకోనుంది.

## నాలుగు తలలతో బుసకొడ్తున్న
# అనుముల నాగుపాము పాలన ఇది!

సగం రుణమాఫీ చేసి చేతులు దులుపుకొన్నరు

రుణమాఫీ చేస్తామని, మూడు పంటలకు రైతుభరోసా ఇస్తామని అన్నదాతను నమ్మించిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తీరని ద్రోహం చేస్తున్నదని కేటీఆర్ ధ్వజమెత్తారు. 'మొదట రూ.50వేల కోట్ల రుణమాఫీ చేస్తామన్నారు.. 15 రోజుల తర్వాత 41వేల కోట్లకు తగ్గించారు.. క్యాబినెట్‌కు వచ్చేసరికి రూ.31వేల కోట్లకు కుదించారు.. బడ్జెట్ కేటాయింపులకు వచ్చేసరికి రూ.26 వేల కోట్లు చేశారు.. చివరకు కేవలం రూ.20 వేల కోట్లు మాఫీ చేసి చేతులు దులుపుకొన్నారు.. రూ. 2లక్షలకు పైగా రుణాలు మాఫీ చేస్తామని నమ్మించారు..మిత్తికట్టిన తర్వాత కుచ్చుటోపీ పెట్టారు.. వెరసీ 70 లక్షల రైతులను ఆగం చేశారు' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

తేరుకున్న ఎవుసాన్ని తెర్లు చేశారు..

పదేండ్ల కేసీఆర్ పాలనలో తేరుకున్న ఎవుసాన్ని మూడేండ్ల కాంగ్రెస్ పాలనలో తెర్లు చేశారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసీఆర్ నాయకత్వంలో దేశానికే



అన్నంపెట్టేస్థాయికి ఎదిగిన తెలంగాణను నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నాడు మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్ గద్దెనెక్కిన తర్వాత మొండిచేయి చూపారని మండిపడ్డారు. లగచర్లలో హీర్యానాయక్ అనే రైతుకు సంకెళ్లు వేసి జైల్లో పెట్టారని మండిపడ్డారు. ధాన్యం కొనే దిక్కులేక రైతన్నలు గుండె పగిలి ధాన్య కుప్పలపైనే ప్రాణాలు విడిచారని ఆవేదన వ్యక్తంచేశారు. దివంగత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి స్వయంగా నర్సంపేటకు తీసుకెళ్లి మక్క రైతుల కష్టాలను చూపెట్టారని గుర్తుచేశారు. వెయ్యి రోజుల్లో వెయ్యికి పైచిలుకు అన్నదాతల ఆత్మహత్యలే కాంగ్రెస్సోళ్లు సాధించిన అతిపెద్ద విజయం అని చురక లంటించారు.

## తమ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో
## కొన్ని అమలు చేయలేకపోయాం

హైదరాబాద్, సెప్టెంబర్ 2 : తమ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేయలేకపోయామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అంగీకరించారు. నిధులు లేవని, అందుకే చేయలేకపోయామని స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బుధవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మ ణ్, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్‌తో కలిసి సచివాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. వెయ్యి రోజుల్లో తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల అమలుపై బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పొగడటం గమనార్హం. బీఆర్ఎస్ ప్రభుత్వం మంచి పథకాలను అమలు చేసిందని, తాము కూడా ఆ పథకాలను కొనసాగిస్తున్నామని తెలిపారు.

కల్యాణలక్ష్మి వంటి పథకాలను తాము కూడా ఎలాంటి భేషజాలు లేకుండా అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఇక



బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిపైనా తొలుత ప్రశంసలు కురిపించారు. భూములకు ధరణితో పూర్తి భద్రత లభించిందని అన్నారు. ఆ తర్వాత సర్దుకొని ధరణి కాదు.. భూభారతి అన్నారు. ఇక 22ఏ నిషేధిత భూముల వివాదంపైనా మంత్రి స్పందించారు. ఇప్పటికే వాటికి సంబంధించిన ఇబ్బందులను తొలగిస్తున్నట్లు తెలిపారు. 22ఏ భూములపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్న మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్‌ను మంత్రి స్వీకరించారు.

## అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

అయోధ్య,సెప్టెంబర్ 2 అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా ఎంపికయ్యారు. ఈ మేరకు జన్మభూమి ట్రస్ట్ కమిటీ నిర్ణయం తీసుకుంది. 5,585 దరఖాస్తులను పరిశీలించిన కమిటీ.. 39 ఏళ్లపాటు ఎయిర్‌ఫోర్స్‌లో సేవలందించిన జితేంద్ర మిశ్రాను ఆలయ ట్రస్ట్ సీఈఓగా నియమిస్తున్నట్టు ప్రకటించింది. భారత వైమానిక దళానికి సంబంధించిన ఎన్నో ఆపరేషన్లలో కీలకంగా పని చేసిన మిశ్రా.. గతేడాది జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో వెస్టర్న్ కమాండర్‌గా సేవలందించారు. 2026 ఏప్రిల్లో ఆయన ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా రిటైరె య్యారు. ఆపరేషన్ సిందూర్‌లో తన కృషికి గుర్తింపుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సర్వోత్తమ యుద్ధ సేవ మెడల్‌ను కూడా అందుకున్నారు. రామాలయ ట్రస్ట్‌లో ముగ్గురు కొత్త సభ్యులను కూడా కమిటీ నియమించింది.

అభ్యుదయం
The Pride of Telugu national daily
గురువారం 03-9-2026

# 373 పాయింట్లు పతనమైన సెన్సెక్స్

## 141.35 పాయింట్లు తగ్గిన నిఫ్టీ



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లోనూ నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం, బాండ్ ఈల్డ్స్ ఎగబాకడంతో ద్రవ్యోల్బణంపై ఆందోళనలు పెరిగాయి. దీంతో ఇన్వెస్టర్లలో రిస్క్ తీసుకునే ఆసక్తి తగ్గింది. బుధవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 373.93 పాయింట్లు నష్టపోయి 76,570.35 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 141.35 పాయింట్లు తగ్గి 23,914.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 24,000 స్థాయి కంటే దిగువన ఉన్నంతకాలం మార్కెట్‌లో బేరిష్ (అమ్మకాల ఒత్తిడి) ధోరణి కొనసాగే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ధరలు పెరిగినప్పుడు షేర్లను విక్రయించే 'సెల్ ఆన్ రైజ్' వ్యూహం అనుకూలంగా ఉండొచ్చని పేర్కొన్నారు. నిఫ్టీ మరింత పడితే 23,700–23,730 స్థాయికి చేరే అవకాశం ఉందని ఓ విశ్లేషకుడు అంచనా వేశారు. క్రూడాయిల్ ధరలు పెరగడం వల్ల ద్రవ్యోల్బణం మళ్లీ పెరిగే అవకాశం ఉందన్న ఆందోళన మార్కెట్‌పై ప్రభావం చూపింది. కంపెనీల ఉత్పత్తి వ్యయాలు పెరిగే అవకాశాలు కూడా ఇన్వెస్టర్లను అప్రమత్తంగా మార్చాయి. మరోవైపు బాండ్ ఈల్డ్స్ పెరగడంతో ఈక్విటీలతో పోలిస్తే బాండ్లపై ఆసక్తి పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. నిఫ్టీలో ఐషర్ మోటార్స్, విప్రో ఇండియా, బజాజ్ ఆటో షేర్లు ఎక్కువగా నష్టపోయిన వాటిలో నిలిచాయి. ఆటో రంగం అత్యధికంగా దెబ్బతింది. నిఫ్టీ ఆటో సూచీ 2 శాతానికి పైగా పడిపోయింది. నిఫ్టీ ఐటీ, నిఫ్టీ మీడియా సూచీలు కూడా బలహీనంగా ముగిశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.53 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.33 శాతం నష్టపోయాయి. అయితే నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ మార్కెట్ ట్రెండ్‌కు భిన్నంగా మెరుగ్గా రాణించింది. అధిక చమురు ధరలు, పెరుగుతున్న బాండ్ ఈల్డ్స్ వల్ల ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావాన్ని ఇన్వెస్టర్లు అంచనా వేస్తున్నారని మార్కెట్ నిపుణులు తెలిపారు. దీంతో సమీప కాలంలో మార్కెట్‌లో అప్రమత్తమైన ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

### అమెరికా, ఇరాన్‌ల మధ్య పరస్పర దాడులు



టెహ్రాన్,సెప్టెంబర్2: పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. అమెరికా దాడులతో మళ్లీ అనిశ్చితి ఏర్పడింది. మంగళవారం రాత్రి అమెరికా దాడులు చేయడంతో ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇందుకు సంబంధించి ఇరాన్ మీడియాలో పలు కథనాలు వెలువడ్డాయి. ఇరాక్, జోర్డాన్‌పై ఇరాన్ ప్రత్యేక సైనిక దళం ఐఆర్‌జీసీ దాడి చేసింది. కువైత్, బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించాయి. సిరిక్ ప్రాంతంలో అమెరికా దాడి వల్ల ఓ పెళ్లింట విషాదం సంభవించిందని ఇరాన్ మీడియా పేర్కొంది. ఓ చిన్నారి సహా నలుగురు మృతి చెందారని, 50 మంది గాయపడ్డారని తెలిపింది.ఈ ఉదంతంపై ఇరాన్ సుప్రీం లీడర్ మండిపడ్డారు. యూఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. యూఎస్‌కు తమ సైన్యం మర్చిపోలేని గుణపాఠం చెబుతుందని ఐఆర్‌జీసీ ప్రతినిధి హుస్సేన్ మొహబి పేర్కొన్నారు. ఈ దాడులు ఎందుకు చేశామా? అని చింతించేలా చేస్తామని హెచ్చరించారు. అయితే, హోర్ముజ్‌లో కమర్షియల్ నౌకలపై ఇరాన్ దాడి చేసే ప్రయత్నం చేయడంతోనే తాము దాడులు చేయాల్సి వచ్చిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకూ దాడులు కొనసాగాయని పేర్కొంది. ఇక తమ భూభాగం వైపు వస్తున్న 13 బాలిస్టిక్ మిసైల్స్‌ను మార్గమధ్యంలోనే ధ్వంసం చేశామని జోర్డాన్ మిలిటరీ పేర్కొంది. మరో మూడు మిసైల్స్ నిర్మానుష్య ప్రాంతంలో కూలిపోయాయని తెలిపింది. ఇరాన్ దాడుల వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పింది. బుధవారం ఉదయం ఇరాన్ ప్రయోగించిన పలు మిసైల్స్‌ను అడ్డుకున్నామని మరో ప్రకటనలో కువైట్ తెలిపింది. బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించినట్టు తెలిసింది. అమెరికా దాడుల్లో చిన్నారి మరణించినట్టు ఇరాన్ మీడియాలో వార్తలు రావడంపై యూఎస్ సెంట్‌కామ్ ప్రతినిధి స్పందించారు. ఇరాన్ దళాల లాగా తాము సామాన్య పౌరులను ఏనాడు టా÷–గ్గ్ం÷ట్ చేయలేదని స్పష్టం చేశారు.

## నేపాల్‌లో మళ్లీ వర్షాలు

### ఉప్పొంగుతున్న మూడు ప్రధాన నదులు

ఖాట్మాండ్,సెప్టెంబర్2 నేపాల్‌కు మరోసారి వరద ముప్పు పొంచి ఉంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా మూడు ప్రధాన నదులలో నీటి మట్టాలు డేంజర్ మార్క్‌ను దాటాయి. నేపాల్ వరద అంచనా విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో సున్ కోషి, బుధి గండకి, మహాకాళి నదులలో నీటి మట్టాలు హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. దీంతో మధ్య, పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలకు అధికారులు వరద హెచ్చరికలు జారీ చేశారు.

లామ్‌జంగ్ జిల్లాలోని మార్స్యాంగ్డి నదిలో కూడా నీటి మట్టం మంగళవారం అర్ధరాత్రి డేంజర్ మార్క్ దాటిందని అధికారులు వెల్లడించారు. ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ సూచించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో నిరంతరం వర్షాలు కురుస్తుండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. బుధవారం నాటికి నేపాల్, టిబెట్‌లలో కలిపి మరణాల సంఖ్య 1,130కి పెరిగింది. ఇప్పటి వరకు 1,113 మృతదేహాలకు పోస్ట్‌మార్టం.. చట్టపరమైన గుర్తింపు ప్రక్రియలు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. 95 మృతదేహాలను బంధువులకు అప్పగించామన్నారు. గుర్తింపులేని 911 మృతదేహాల వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. ఇప్పటి వరకు 6,541 మందిని రక్షించగా..4,858 మంది గల్లంతయ్యారు. 7,912 మంది సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు.

## రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ



న్యూఢిల్లీ,సెప్టెంబర్2 రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ భేటీ అయ్యారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ మర్యాద పూర్వకంగా రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను నితిన్ నబిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈరోజు నేను గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారిని మర్యాదపూర్వకంగా కలిశాను. యన సౌమ్య స్వభావం, దేశానికి చేసిన అచంచలమైన సేవ మనకు ఎంతో నేర్పుతాయి. ఆయన మార్గదర్శనం మన దేశం, సమాజం యొక్క ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి మనకు నూతన శక్తిని, స్ఫూర్తిని ఇస్తుంది.' అని నితిన్ నబిన్ రాసుకొచ్చారు.

## వెయ్యిరోజుల అభివృద్ధిపై చర్చకు రండి

### బిఆర్‌ఎస్‌కు మంత్రి అడ్లూరి సవాల్



హైదరాబాద్,సెప్టెంబర్2:కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు సంబంధించి బీఆర్‌ఎస్ ఛార్జ్‌షీట్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి లిస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుకు వాట్సాప్‌లో పంపిస్తున్నట్లు చెప్పారు. ఛార్జ్‌షీట్ కాదు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్‌ఎస్ ఛార్జ్‌షీట్‌లో అబద్దాలు మాత్రమే ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను హరీశ్ రావు, కేటీఆర్, కేసీఆర్‌కు రిపోర్ట్ పంపిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెయ్యి రోజుల పాలనపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను అమలు చేస్తూనే కొత్త పథకాలు కూడా ఇస్తున్నామని చెప్పారు. 'మాకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. అప్పుడే కేటీఆర్‌కు తొందర ఎందుకు' అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ 2014–18 మ్యానిఫెస్టో, కాంగ్రెస్ 2023 మ్యానిఫెస్టోపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. 'మీ పదేళ్ల పాలన, మా రెండున్నరేళ్ల పాలనపై దమ్ముంటే చర్చకు రండి' అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ చేశారు.

## టిటిడి డిప్యూటి ఇవో లోకనాథం నివాసంలో ఎసిబి సోదాలు

### భారీగా ఆభరణాలు స్వాధీనం చేసుకుఎన్న ఎసిబి



తిరుపతి,సెప్టెంబర్2 ఆదాయానికి మించిన ఆస్తుల క ఏసులో తిరుమల తిరుపతి దేవస్థానం డిప్యూటీ ఈవో మెండు లోకనాథం నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆదాయా నికి మించి అస్తుల ఆరోపణల నేపథ్యంలో బుదవారం ఉదయం నుంచి తిరుపతి పెదకాపు లేఔట్‌లోని లోకనాథం ఇంటితో పాటు ఆయన బంధువుల ఇళ్లలోనూ ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుంచి 7 బృందాలుగా ఏర్పడిన అధికారులు తనిఖీలు చేస్తున్నారు. తిరుమలలో లోకనాథంకు సంబంధించిన వసతిగృహంతో పాటు, తిరుపతిలోని లోకనాథం ఇద్దరు బావమరుదుల ఇళ్లతో పాటు, ఏర్పేడు మండలం చెల్లూరులోని అతని సోదరుడి నివాసంలో కూడా తనిఖీలు చేపట్టారు. తిరుపతి ఎస్టీవీ నగర్ ఎస్‌బీఐ బ్రాంచ్ లాకర్లను పరిశీలిస్తున్నారు. ఏసీబీ దాడుల సమయంలో లోకనాథం ఇంట్లోనే ఉన్నారు. తనిఖీల్లో.. రూ.కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, స్థిర, చరాస్తులు గుర్తించినట్లు సమాచారం. 2011లో తితిదే డిప్యూటీ ఈవో భూపతిరెడ్డి నివాసంలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. దాదాపు 15 ఏళ్ల తర్వాత తితిదే ఉద్యోగి నివాసంలో తనిఖీలు చేయడం ఇదే తొలిసారి.

## బిసి హాస్టళ్లలో నాణ్యమైన విద్య

### విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం- మంత్రి సవిత వెల్లడి



విజయవాడ,సెప్టెంబర్2: బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఏపీ మంత్రి సవిత వ్యాఖ్యానించారు. ఆయా హాస్టళ్లు, గురుకులాలు, వాటి పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. విజయవాడలోని గుణదల బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో శానిటరీ కిట్లను మంత్రి సవిత బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లిఖార్జున, ఇతర బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి మంత్రి సవిత మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థినుల వినతి మేరకు గుణదల హాస్టల్‌లో గ్రంథాలయం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడారు. బీసీ హాస్టళ్లలో 1,200 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించామని మంత్రి సవిత వెల్లడించారు. ఏపీవ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్లకు రూ.6 కోట్ల విలువైన శానిటరీ కిట్లు అందజేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఒక్కో కిట్‌లో 11 రకాల వస్తువులు ఉంటాయని వివరించారు. ఇప్పటికే బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో దోమ తెరలు ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల రక్షణకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. మెనూ సక్రమంగా అమలు చేసేలా 142 మంది కుక్‌లు, కమాటీలను నియమించామని తెలిపారు. ఇంటిని మైమరిపించేలా హాస్టళ్లు, గురుకులాల్లో వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. వచ్చే పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో ఈ ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని అన్నారు. బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్యా, వసతి అందిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు.

## కూకట్‌పల్లిలో భముల ధరలకు రెక్కలు

### గరిష్ఠంగా రూ.2.70 లక్షలకు విక్రయం

హైదరాబాద్,సెప్టెంబర్ 2 హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో హౌసింగ్ బోర్డు భూములకు భారీ డిమాండ్ వచ్చింది. కేపీహెచ్‌బీ 7వ ఫేజ్‌లో బుధవారం నిర్వహించిన బహిరంగ వేలంలో 16 ఎంఐజీ ఓపెన్ ప్లాట్లు రికార్డు ధరలకు అమ్ముడయ్యాయి. ఈ వేలంలో గజం భూమి గరిష్ఠంగా రూ.2.70 లక్షలకు విక్రయించడం హాట్‌టాపిక్‌గా మారింది. హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాల్లో భూముల ధరలు ఏ స్థాయిలో ఉన్నాయో ఈ వేలం మరోసారి స్పష్టం చేసింది. అధికారులు నిర్వహించిన ఈ బహిరంగ వేలంలో ఒక్కో గజానికి కనీస ధరను రూ.1.60 లక్షలుగా నిర్ణయించగా, వేలంలో పలువురు బిడ్డర్లు పోటీ పడటంతో ధరలు గణనీయంగా పెరిగాయి. అత్యధికంగా ఒక ఎ÷–లాట్ గజం రూ.2.70 లక్షలకు అమ్ముడైంది. మరో ఎ÷–లాట్ గజం రూ.2.36 లక్షలకు విక్రయించారు. అదేవిధంగా మరో రెండు ప్లాట్లు గజం రూ.2.06 లక్షల చొప్పున అమ్ముడయ్యాయి. వేలంలో మొత్తం 19 మంది బిడ్డర్లు ఉత్సాహంగా పాల్గొని ఎ÷–లాట్ల కోసం పోటీపడ్డారు. ఈ పోటీ కారణంగా హౌసింగ్ బోర్డు నిర్దేశిరచిన కనీస ధర కంటే అనేక ప్లాట్లు అధిక ధరలకు విక్రయమయ్యాయి. మొత్తం 16 ఎ÷–లాట్ల విక్రయం ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.47.14 కోట్ల ఆదాయం సమకూరింది. వేలంలో గజం సగటు ధర రూ.1.79 లక్షలుగా నమోదైంది. కేపీహెచ్‌బీ ప్లాట్లకు భారీ డిమాండ్ ఉన్నట్లు ఈ వేలం ద్వారా మరోసారి వెల్లడైందని అధికారులు చెప్పారు. హైదరాబాద్‌లో కీలకమైన ప్రాంతాల్లో అందుబాటులోని హౌసింగ్ బోర్డు భూములకు కొనుగోలుదారుల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. భూముల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని హౌసింగ్ బోర్డు ఎ÷–లాట్లకు కూడా పోటీ నెలకొంటోందని అన్నారు. వేలం ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు హౌసింగ్ బోర్డు అధికారులు వెల్లడించారు. వేలం ద్వారా వచ్చిన ఆదాయం హౌసింగ్ బోర్డు ఆర్థిక వనరులను పెంచడంలో కీలకంగా మారనుందని తెలిపారు. కేపీహెచ్‌బీ వైస్ చైర్మన్ వీపీ గౌతం మాట్లాడుతూ.. కేపీహెచ్‌బీ ఎ÷–లాట్లకు భారీ డిమాండ్ ఉందని పేర్కొన్నారు.

# పంటల నుంచి భూముల హద్దుల దాకా.. పకడ్బందీగా సర్వే

**డిజిటల్ క్రాప్ సర్వేలో తప్పులకు తావివ్వొద్దు**
**భూముల రీ సర్వేను 15 రోజుల్లో పూర్తి చేయాలి**
**అధికారులకు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశం**
**పంథిని, చింతకుంటలో క్షేత్రస్థాయిలో సర్వే పనుల పరిశీలన**
**3,541 ఎకరాలకు గాను 2,144 ఎకరాల్లో రీ సర్వే పూర్తి**
**భూముల రీ సర్వేపై ఆనందం వ్యక్తం చేసిన రైతులు**

హనుమకొండ, సెప్టెంబర్ 2
రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను డిజిటల్ క్రాప్ సర్వే యాప్‌లో ఎలాంటి తప్పులకు తావులేకుండా పకడ్బందీగా నమోదు చేయడంతో పాటు, భూ సమస్యల పరిష్కారానికి చేపట్టిన భూముల రీ సర్వేను మరింత వేగవంతం చేసి మరో 15 రోజుల్లో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పంథిని గ్రామ పరిధిలోని చింతకుంటలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న డిజిటల్ క్రాప్ సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం పంథిని గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే పురోగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

పంట వివరాలు కచ్చితంగా నమోదు చేయాలి

డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా సర్వే నంబర్ల వారీగా వివరాల నమోదు, సాంకేతిక వ్యవస్థ పనితీరు, జియో మ్యాపింగ్, పంటల ఫొటోల నమోదు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర డిజిటల్ క్రాప్ సర్వే పురోగతిని కలెక్టర్‌కు వివరించారు.ప్రతి రైతుకు సంబంధించిన సర్వే నంబర్‌లో సాగు చేస్తున్న పంట రకం, సాగు విస్తీర్ణం తదితర వివరాలను డిజిటల్ యాప్‌లో కచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదయ్యే సమాచారం భవిష్యత్తులో రైతులకు అందించే వివిధ వ్యవసాయ సేవలకు కీలక ఆధారంగా మారే అవకాశం ఉన్నందున ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.

3,541 ఎకరాల్లో 2,144 ఎకరాల రీ సర్వే పూర్తి
అనంతరం పంథిని గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వేను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ పరిధిలో మొత్తం 3,541 ఎకరాల భూమి ఉండగా, ఇప్పటివరకు 2,144 ఎకరాల భూమికి రీ సర్వే పూర్తయినట్లు సర్వేయర్లు కలెక్టర్‌కు వివరించారు.
పట్టాదారు పాస్‌బుక్‌లో నమోదైన భూమి విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో రైతు అనుభవిస్తున్న భూమి విస్తీర్ణానికి మధ్య ఏమైనా తేడాలు ఉన్నాయా అనే విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.
15 రోజుల్లో పూర్తి చేయాలి
పంథిని గ్రామంలో చేపట్టిన భూముల రీ సర్వేను మరో 15 రోజుల్లో పూర్తి చేయాలని సర్వేయర్లను కలెక్టర్ ఆదేశించారు. రీ సర్వే పూర్తయిన భూముల వివరాలను లిల్యాండ్ పార్సల్ మ్యాప్ (ఎల్పీఎం)లిలో నమోదు చేసే ప్రక్రియను కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

రీ సర్వే ద్వారా భూముల హద్దులు, విస్తీర్ణం, పట్టాదారుల వివరాల్లో స్పష్టత వస్తుందని, తద్వారా భవిష్యత్తులో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా స్పష్టమైన భూ రికార్డులు



అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.

రీ సర్వేపై రైతుల హర్షం

రీ సర్వే జరుగుతున్న పంట పొలాల వద్ద ఉన్న రైతులు రాజిరెడ్డి, రామరాజు, సంపత్ రెడ్డి, సునీల్ రెడ్డి, మాధవి, సరోజన, నిర్మల తదితరులతో కలెక్టర్ మాట్లాడారు.
సర్వే జరుగుతున్న తీరుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భూముల రీ సర్వే చేపట్టడం మంచి కార్యక్రమమని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

# ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించుకోవాలి

- **సెప్టెంబర్ 16లోగా క్లెయిమ్స్, అభ్యంతరాలు దాఖలు చేసుకోవాలి**
- **అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగస్వామి కావాలి**
- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02
భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగు
తున్నందున, అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, ఓటరు జాబితాలో తమ పేరు, ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.ఎస్ఐఆర్ షెడ్యూల్‌లో భాగంగా 2026 ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందని తెలిపారు. ముసాయిదా జాబితాలో తమ పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాలను పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు, మార్పులు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే నిర్దేశిత గడువులోగా సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ( ఇ ఆర్ ఓ ) వద్ద క్లెయిమ్‌లు, అభ్యంతరాలు దాఖలు చేయాలని కోరారు.క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణకు గడువు సెప్టెంబర్ 16 వరకు ఉందని తెలిపారు. అర్హత కలిగిన పౌరులు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు, వివరాల సవరణ తదితర అంశాలకు సంబంధించి క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సంబంధిత ఇ ఆర్ ఓ వద్ద నిర్దేశిత విధానంలో సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఎస్ఐఆర్
ప్రక్రియలో భాగంగా స్వీకరించిన క్లెయిమ్స్, అభ్యంతరాల జాబితాలను ప్రజల సమాచారార్థం అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ తెలిపారు. సంబంధిత ఇ ఆర్ ఓ లు ఈ జాబితాలను వారానికి ఒకసారి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందజేస్తారని పేర్కొన్నారు. జాబితాలో చేర్చిన ఏదైనా క్లెయిమ్‌పై అభ్యంతరం ఉన్న పౌరులు నిర్దేశిత విధానాన్ని అనుసరించి సంబంధిత ఇ ఆర్ ఓ ను సంప్రదించవచ్చని తెలిపారు.క్లెయిమ్ లేదా అభ్యంతరంపై సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ( ఇ ఆర్ ఓ ) తీసుకున్న నిర్ణయంపై సంతృప్తి చెందని వారు మొదటి అప్పీల్ అధికారిగా జిల్లా మేజిస్ట్రేట్ కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

అదేవిధంగా, మొదటి అప్పీల్ అధికారి ఇచ్చిన నిర్ణయంపై సంతృప్తి చెందని వారు రెండవ అప్పీల్ అధికారిగా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈఓ ) కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించిన సమాచారం ప్రతి అర్హత కలిగిన పౌరుడికి చేరేలా ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం



చేయాలని కలెక్టర్ కోరారు.అర్హత కలిగిన ప్రతి పౌరుడు తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని, అవసరమైన చోట క్లెయిమ్‌లు లేదా అభ్యంతరాలను నిర్దేశిత గడువులోగా దాఖలు చేసుకుని ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.

## ఎన్నడూ లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది.

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క.**



గోవిందరావుపేట, సెప్టెంబర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత పది సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వ ఏర్పడి వెయ్యి రోజులో ప్రజలకు అందించిన ఘనత క్కిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధన సరి సీతక్క అన్నారు, బుధవారం వైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీతక్క మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇల్లు 530 ఇళ్లను మంజూరు చేయడంతో పాటు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక ఇబ్బందులు పడుతున్న అర్హులైన లబ్ధిదారులకు 1350 రేషన్ కార్డులు అందించడం జరిగిందని ఆమె అన్నారు, గత ప్రభుత్వం మంజూరు చేసిన అర్ధాంతంగా నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల పరితగా తినే పూర్తి చేసేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నిధులు మంజూరు చేయనున్నట్లు ఆమె తెలియజేశారు, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం సౌకర్యం, గృహ జ్యోతి పథకాన్ని కూడా ప్రవేశపెట్టి ఉచిత విద్యుత్ సరఫరా ఇవ్వడం జరిగిందని అన్నారు, గత ప్రభుత్వం హయాంలో ఇవాని సన్న బియ్యం కాంగ్రెస్ ప్రభుత్వంహయాంలో ఇవ్వడం జరిగిందని ఆమె తెలియజేశారు, అర్హులైన వారందరికీ పెన్షన్ల మంజూరు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఇవ్వడం జరిగిందని అన్నారు, మండలంలో అర్హులైన వారందరికీ రెండో విడత ఇందిరమ్మాయిలు మంజూరు చేయడం ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి ప్రజలకు హామీ ఇచ్చారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై కొంతమంది లేనిపోని అపోహాలు నమ్మవద్దని మండల ప్రజలకు ఆమె సూచించారు, ఈ సమావేశంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల ?

## రేషన్ బియ్యం పంపిణీ గడువు పొడిగింపు

హైదరాబాద్,సెప్టెంబర్ 2 తెలంగాణలో రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది.ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా అందిస్తున్న మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ గడువును మరో ఐదు రోజుల పాటుపొడిగించింది. దీంతో ఇప్పటివరకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన బియ్యం కోటాను తీసుకోలేకపోయిన అర్హులైన లబ్ధిదారులకు మరికొంత సమయం లభించింది. తాజా నిర్ణయం ప్రకారం సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం వరకు రేషన్ దుకాణాల్లో బియ్యం పంపిణీ కొనసాగనుంది. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియ ఆగస్ట్ 1వ తేదీన ప్రారంభమైంది. తొలుత ఆగస్ట్ 31వ తేదీ వరకు మాత్రమే బియ్యం పంపిణీ చేయాలని అధికారులు షెడ్యూల్ రూపొందించారు. ఒకేసారి 3 నెలల కోటా పంపిణీ చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారుల రద్దీ పెరిగింది. దీంతో కొందరు కార్డుదారులు తమకు కేటాయించిన కోటాను నిర్ణీత సమయంలో తీసుకోలేకపోయారు.

# వైద్య కళాశాల, జీజీహెచ్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం

**రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి**

**ఈ నెల 17న నర్సింగ్ కళాశాల, హాస్టల్, మెడికల్ కళాశాల స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి**

**సింగూర్ కాలువల లైనింగ్, కట్ట మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలి**

**మంత్రి దామోదర రాజనర్సింహ**

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02
జిల్లాలో వైద్య, ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్), నర్సింగ్ కళాశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలను కల్పించి ప్రజలకు, విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.
బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ మెడికల్ కళాశాల, సంగారెడ్డి, జోగిపేట నర్సింగ్ కళాశాలలు, ఆర్అండ్‌బీ, నీటిపారుదల శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, అవసరమైన పరికరాలు, నిర్వహణ, పెండింగ్ పనులు, భవిష్యత్ అవసరాలపై సమగ్రంగా సమీక్షించారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, గర్ల్స్, బాయ్స్ హాస్టళ్లలో అవసరమైన సౌకర్యాలు, పరికరాలు, చేపట్టాల్సిన అదనపు పనులపై కళాశాల ప్రిన్సిపాల్‌ను మంత్రి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసానికి



అనుకూలమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు.జీజీహెచ్‌లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, వాటి నిర్వహణ, భవన నిర్వహణ, రోగుల సంరక్షణ, పారిశుద్ధ్యం, సెక్యూరిటీ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణను మంత్రి అడిగి తెలుసుకున్నారు.మెడికల్ కళాశాల, హాస్టళ్లు, జీజీహెచ్‌కు సంబంధించిన వార్షిక నిర్వహణ అవసరాలను కళాశాల ప్రిన్సిపాల్, జీజీహెచ్ అధికారులతో సమన్వయం చేసుకుని, ఒక్కో అంశాన్ని గుర్తించి అవసరమైన పనులకు ప్రాధాన్యతా క్రమంలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలను ఆదేశించారు.జీజీహెచ్ భవన నిర్వహణ, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, బయోమెడికల్ వేస్ట్ నిర్వహణ, మెడికల్ కళాశాల శానిటేషన్, సెక్యూరిటీ, ఎస్‌టీపీ నిర్వహణ, పీజీ గర్ల్స్ హాస్టల్, ఆడిటోరియం తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు.మెడికల్ కళాశాల, జీజీహెచ్ నిర్వహణ బాధ్యతలు చేపడుతున్న అన్ని ఏజెన్సీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పనుల నిర్వహణపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు.ఆసుపత్రిలో ఉన్న అన్ని వైద్య పరికరాలకు సంబంధించిన పూర్తి వివరాలు, వాటి పనితీరు, వినియోగం, మరమ్మతులు, అవసరమైన అదనపు పరికరాలపై సమగ్ర సమాచారం అందుబాటులో ఉండాలని మంత్రి సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాల వివరాలను తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.
ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు నిరంతరాయంగా, నాణ్యతా ప్రమాణాలతో అందించాలని సూచించారు.మెడికల్ కళాశాలలో ఆడిటోరియం నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపించాలని కళాశాల ప్రిన్సిపాల్‌ను మంత్రి ఆదేశించారు.సంగారెడ్డి, జోగిపేట నర్సింగ్ కళాశాలల అభివృద్ధి పనులు, నర్సింగ్ హాస్టళ్ల పురోగతి, విద్యార్థుల సంఖ్య, టీచింగ్ ఫ్యాకల్టీ, అవసరమైన పరికరాలు, వసతి సౌకర్యాలు తదితర అంశాలపై సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లను మంత్రి అడిగి తెలుసుకున్నారు.
విద్యార్థులకు అవసరమైన పరికరాలు, మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలను అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.విద్యార్థులు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేలా నర్సింగ్, మెడికల్ కళాశాలల్లో అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.
ఈ నెల 17న సంగారెడ్డి నర్సింగ్ కళాశాల, నర్సింగ్ హాస్టల్, మెడికల్ కళాశాల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవితో జిల్లాలో పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పీహెచ్‌సీలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి తదితర వైద్య సంస్థలపై మంత్రి సమీక్షించారు. ఆయా ఆసుపత్రుల్లో మిగిలిన చిన్నచిన్న పనులు, పరికరాల ఏర్పాటు, సిబ్బంది, ఇతర అవసరాలను వెంటనే పూర్తి చేసి ఈ నెలాఖరులోగా ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.నీటిపారుదల శాఖ అధికారులతో లైనింగ్ పనులు, కట్ట మరమ్మతులు, ప్రాజెక్టులోకి వస్తున్న ఇన్‌ఫ్లో, డెడ్ స్టోరేజ్, సగటు నీటిమట్టం, నీటి నిల్వ సామర్థ్యం, పూర్తయిన పనులు, ఇంకా అవసరమైన నిధులపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలన.. 1000 అబద్ధాల దగా పాలన

- 6 గ్యారంటీలు.. 420 హామీల అమలేది? ప్రశ్నించిన బీఆర్ఎస్ నేతల అరెస్ట్
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



హనుమకొండ సెప్టెంబర్ 02 కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ విమర్శించారు. ఇది కాంగ్రెస్ 1000 రోజుల ప్రజాపాలన కాదని, 1000 అబద్ధాల దగా పాలన అని మండిపడ్డారు.
ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులను హనుమకొండలోని సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.
ప్రజా సమస్యలపై నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, శాంతియుతంగా నిరసన చేస్తున్న నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు."ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? హామీలను అమలు చేయడం చేతకాక ప్రశ్నించే గొంతులను అణచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదు" అని వినోద్ కుమార్ అన్నారు.శాసనసభలోనూ ప్రజా సమస్యలపై అర్థవంతమైన చర్చ జరగాలి ప్రతిపక్ష నాయకులు, ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను లేవనెత్తడం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని ఆయన అన్నారు.గతంలో ఎన్టీ రామారావు, జయలలిత, కరుణానిధి వంటి అనేక మంది నాయకులు కూడా ప్రజా సమస్యలపై శాసనసభల్లో గట్టిగా తమ వాణిని వినిపించారని గుర్తుచేశారు. కాబట్టి నేడు ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తే దానిని తప్పుబట్టడం సరికాదన్నారు.
బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పెట్టిన కేసులు, అరెస్టులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, శాంతియుత నిరసనలకు అనుమతి ఇవ్వాలని, ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

# పాఠశాల స్థాయి నుంచే విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

- ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క




మంగపేట సెప్టెంబర్ 02
పాఠశాల స్థాయి నుంచే విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.
బుధవారం మంగపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన 14 ల్యాప్‌టాప్‌లతో కూడిన కంప్యూటర్ ప్రయోగశాలను మంత్రి అనసూయ సీతక్క ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని సూచించారు. ఉన్నత చదువులకు వెళ్లినప్పుడు కంప్యూటర్లు, ఇతర సాంకేతిక పరికరాలను వినియోగించడంలో ఇబ్బందులు ఎదురుకాకుండా ఇప్పటి నుంచే వాటి వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థినులు కంప్యూటర్ విద్యను అభ్యసించేందుకు 14 ల్యాప్‌టాప్‌లను అందుబాటులోకి తీసుకువచ్చామని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివిన విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కన్నాయిగూడెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి వరకు చదివి, అనంతరం జవహర్‌నగర్‌లో ఇంటర్ విద్యను అభ్యసించిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించిందని గుర్తుచేశారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పట్టుదలతో చదవాలని, పదో తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులకు, విద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
విద్యాలయంలో భోజన నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, నీటి సరఫరా, ఇతర సౌకర్యాల గురించి మంత్రి విద్యార్థినులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే సంకోచించకుండా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.విద్యార్థినులు తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, పగలు లేదా రాత్రి వేళల్లో ఉపాధ్యాయులకు తెలియజేయకుండా ఒంటరిగా బయటకు వెళ్లవద్దని సూచించారు.చదువుతోపాటు శారీరక ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. సమష్టిగా శ్రమదాన కార్యక్రమాల్లో పాల్గొని విద్యాలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న స్థలంలో కూరగాయల పెంపకంపై అవగాహన పెంచుకోవడంతోపాటు జామ, మామిడి వంటి పండ్ల మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు.

# ఓటర్ల నోటీసుల విచారణకు ప్రత్యేక కేంద్రాలు

- మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలోని ఓటర్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు
- అక్టోబర్ 18 వరకు కొనసాగనున్న విచారణ ప్రక్రియ
- అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా జాబితాలో చోటు కోల్పోవద్దు
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి
- ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విచారణ కేంద్రం పరిశీలన



హనుమకొండ, సెప్టెంబర్ 1
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై విచారణ నిర్వహించేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి తెలిపారు. ఈ విచారణ ప్రక్రియ అక్టోబర్ 18 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.బుధవారం హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన ఏఈఆర్ఓ విచారణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో మొత్తం 50 విచారణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోనే ఐదు, ఆరు పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన విచారణలు నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.నోటీసులు అందుకున్న ఓటర్లు విచారణకు హాజరుకావాలిఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ కింద నోటీసులు అందుకున్న ఓటర్లు తప్పనిసరిగా విచారణకు హాజరుకావాలని సూచించారు.

ఎన్నికల సంఘం సూచించిన సంబంధిత ధ్రువపత్రాలతో విచారణ కేంద్రాలకు హాజరై ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలకు అవసరమైన పత్రాలను సమర్పించాలని పేర్కొన్నారు. విచారణకు హాజరైన నో మ్యాపింగ్, అనామలీస్ జాబితాలోని ప్రతి ఓటరు సమర్పించిన పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంతో పాటు హాజరు రిజిస్టర్‌లో సంతకం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోజువారీగా వచ్చిన దరఖాస్తులు, విచారణలను అదే రోజు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సమన్వయంతో ప్రక్రియ పూర్తి చేయాలి

విచారణ ప్రక్రియలో బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, ఏఈఆర్ఓలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. షెడ్యూల్ ప్రకారం నోటీసులు సర్వ్ చేయడం, ఓటర్ల నుంచి అవసరమైన ధ్రువపత్రాలను స్వీకరించడం, వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం వంటి ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు.

## ఒక్క అర్హుడి ఓటు కూడా తప్పిపోవద్దు

అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు కూడా తుది ఓటర్ల జాబితాలో చోటు కోల్పోకుండా అవసరమైన పత్రాలను సమర్పించేలా ఓటర్లకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రక్రియకు రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సమాచారం అందించడంతో పాటు అర్హులైన వారు ధ్రువపత్రాలతో విచారణకు హాజరయ్యేలా సహకరించాలని సూచించారు. తద్వారా తుది ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా రూపొందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఈఆర్వో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, హనుమకొండ ఏఈఆర్ఓ తహసిల్దార్ రవీందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# తండాల్లో 'మైనింగ్ మాఫియా' దందా..!

- వందల ఎకరాల్లో ఎర్రమట్టి తవ్వకాలు.. ఐరన్ ఓర్ పేరుతో అక్రమ తరలింపు జరుగుతోందని రైతుల ఆరోపణ
- జేసీబీలతో భారీ గుంతలు.. సాగుకు పనికిరాకుండా భూములు
- రాత్రింబవళ్లు లారీల రాకపోకలు.. కంటిమీద కునుకు లేదంటున్న తండావాసులు
- చెరువులు, కుంటల ఆనవాళ్లు కనుమరుగవుతున్నాయని ఆవేదన
- వారసత్వ భూమికి తమకు తెలియకుండానే పట్టా మార్పిడి చేశారని తిప్పని సోదరుల ఫిర్యాదు
- వందల ఎకరాలపై డిజిటల్ సర్వే చేయాలి.. హద్దులు తేల్చాలి
- అక్రమ తవ్వకాలు, ఖనిజ రవాణాపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్
- తప్పుగా నమోదైన పట్టాలుంటే రద్దు చేసి తమ భూములకు రక్షణ కల్పించాలని రైతుల వేడుకోలు

– ములుగు
ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రాపురం, సోమ్లాతండా పరిసరాల్లో విలువైన ఖనిజ సంపదపై అక్రమార్కుల కన్ను పడిందని స్థానిక రైతులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఎర్రమట్టిలో ఐరన్ ఓర్ ఖనిజ నిల్వలు ఉన్నాయంటూ వందలాది ఎకరాల్లో జేసీబీలతో తవ్వకాలు జరిపి, లారీల ద్వారా ముడిసరుకును తరలిస్తున్నారని వారు చెబుతున్నారు. ఈ తవ్వకాల కారణంగా సాగుభూములు భారీ గుంతలుగా మారుతున్నాయని, భూముల హద్దులు చెరిగిపోతున్నాయని, కొన్ని చోట్ల చెరువులు, కుంటల ఆనవాళ్లు సైతం కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ వ్యవహారంపై సమాచారం అందుకున్న విలేకరుల బృందం సోమ్లాతండా పరిసర ప్రాంతాలను సందర్శించగా పలువురు రైతులు తమ సమస్యలను వివరించారు. తవ్వకాలు జరిగిన ప్రాంతాలు, గుంతలుగా మారిన భూములు, మట్టి తరలింపునకు ఉపయోగిస్తున్న మార్గాలను చూపిస్తూ తమకు న్యాయం చేయాలని మొరపెట్టుకున్నారు.

ఎర్రమట్టి మాటున ఖనిజ సంపద..?

రామచంద్రాపురం శివారులో విస్తరించి ఉన్న భూముల్లో ఎర్రమట్టితో పాటు విలువైన ఐరన్ ఓర్ ఖనిజ నిల్వలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ ముడిసరుకును రాత్రి, పగలు తేడా లేకుండా లారీల ద్వారా సిమెంట్ పరిశ్రమలకు తరలిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

అయితే ఈ తవ్వకాలకు, ఖనిజ రవాణాకు సంబంధించి ఎలాంటి అనుమతులు ఉన్నాయి? ఎంత విస్తీర్ణంలో తవ్వకాలకు అనుమతి ఇచ్చారు? రవాణా చేస్తున్నది సాధారణ ఎర్రమట్టా? లేక ఖనిజ ముడిసరుకా? సంబంధిత మైనింగ్, రెవెన్యూ శాఖల అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు కోరుతున్నారు.

జేసీబీలతో తవ్వకాలు.. భూముల పరిస్థితి ఏంటి?

ఖనిజ సంపద కోసం పెద్దపెద్ద యంత్రాలతో భూములను లోతుగా తవ్వడంతో సాగుకు అనువైన భూములు భారీ గుంతలుగా మారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తవ్వకాల సమయంలో భూముల హద్దులు సైతం చెరిగిపోతున్నాయని చెబుతున్నారు. తమ ఆధీనంలో సాగులో ఉన్న భూముల్లో కూడా అనుమతి లేకుండా తవ్వకాలు జరుగుతున్నాయని పలువురు రైతులు ఆరోపించారు.

తవ్వకాల ప్రభావంతో చిన్న చెరువులు, కుంటలు దెబ్బతిన్నాయని, వ్యవసాయానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారు పేర్కొన్నారు. సోమ్లాతండా శివారులోని రామయ్య చెరువు పరిస్థితిని కూడా రైతులు విలేకరుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని కోరుతున్నారు.

వారసత్వ భూమిపై వివాదం

ఈ ప్రాంతంలోని భూముల వ్యవహారంలో మరో వివాదం కూడా వెలుగులోకి వచ్చింది. సోమ్లాతండా సమీపంలోని సర్వే నంబర్ 3193/2లో తమకు వారసత్వంగా వచ్చిన ఎనిమిది ఎకరాల భూమిని తమకు తెలియకుండానే 2016లో ఇతరుల పేరుపై పట్టా చేయించారని సీఆర్పీఎఫ్ జవాన్ తిప్పని సుధాకర్, ఆయన సోదరుడు తిప్పని శ్రీనివాస్ ఆరోపిస్తున్నారు.



తమ భూమిని క్యాతం ప్రవీణ్ పేరుపై తమకు తెలియకుండా పట్టా మార్పిడి చేశారని, ఆ పట్టాను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని తిప్పని సోదరులు కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఈ భూ వివాదానికి సంబంధించిన రికార్డులను రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి, అసలు యాజమాన్యం ఎవరిది? పట్టా మార్పిడి ఏ ఆధారాలతో జరిగింది? నిబంధనలు పాటించారా? అనే అంశాలను తేల్చాలని బాధితులు కోరుతున్నారు.

'మా భూములపైనా కన్నేశారు'

తిప్పని సోదరుల భూ వివాదమే కాకుండా పరిసర ప్రాంతాల్లోని పేద రైతుల భూములపైనా అక్రమ ఆక్రమణలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. తమ కాస్తులో ఉన్న భూముల్లోకి జేసీబీలతో ప్రవేశించి తవ్వకాలు చేస్తున్నారని కొందరు రైతులు విలేకరుల ముందు వాపోయారు.

తమ భూముల విషయంలో ప్రశ్నిస్తే బెదిరింపులకు గురిచేస్తున్నారని కూడా కొందరు రైతులు ఆరోపించారు. ఆర్థిక, ఇతర పలుకుబడుల కారణంగానే తమ ఫిర్యాదులపై అధికారులు ఆశించిన స్థాయిలో స్పందించడం లేదన్న అనుమానాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఆరోపణల తీవ్రత దృష్ట్యా పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు సంయుక్తంగా విచారణ జరిపి వాస్తవాలను తేల్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

రాత్రింబవళ్లు లారీల రొద
మరోవైపు మట్టి, ముడిసరుకు రవాణా చేస్తున్న లారీలతో తండావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. పగలంతా పనులు చేసుకొని రాత్రి విశ్రాంతి తీసుకుందామంటే తెల్లవారుజాము వరకు లారీల రాకపోకలు, శబ్దాలతో నిద్రపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సంపాదకీయం

# ఉగ్రవాదంపై పాక్‌కు మరోమారు హెచ్చరిక !



సింధుజలాలపై గొంతు చించుకున్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఉగ్రవాదంపై ఒక్కమాటా మాట్లాడ లేదు. రాజకీయాలకు నదీజలాలను వాడుకోవడాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ. సింధూజలాలు ఆపడం వల్ల పాక్‌లో రైతులు,ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఏకరువు పెట్టారు. ఆపరేషన్ సిందూర్ తరవాత భారత్ సిందూ జలాలను పాక్‌కు నిలిపివేయడంపై కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో ప్రస్తావించారు. అయితే తమదేశం ఉగ్రవాదనికి మద్దతు ఇవ్వదని ఒక్కమాటా చెప్పలేదు. అయితే ఇదే సందర్భంలో మోడీ పాక్‌పై ఎదురుదాడి చేశారు. ప్రధాని మోడీ ఉగ్రవాదంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే దేశాలు, ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు అంతర్జాతీయ సమాజం గట్టి సందేశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదం ఎప్పటికీ వ్యూహాత్మక ఆస్తి కాదు అని మోడీ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సమక్షంలోనే చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఓ రకంగా షెహబాజ్‌కు ఇది ఓ హెచ్చరికల లాంటిది. ఎస్‌సీవో దేశాధినేతలను ఉద్దేశించి మోడీ మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని తమ విధానాలను అమలు చేసేందుకు సాధనంగా ఉపయోగించే దేశాలను ఉపేక్షించకూడదన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడం, వారికి మద్దతు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడే దేశాలకు అంతర్జాతీయ సమాజం నుంచి గట్టి హెచ్చరిక వెళ్లాలని అన్నారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు లేదనే విషయాన్ని మనమంతా ఒకే గొంతుతో చెప్పాలి. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే దేశాలు, ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు ఉగ్రవాదం వ్యూహాత్మక ఆస్తి కాదనే బలమైన సందేశం ఇవ్వాలని మోడీ పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికపై మోడీ భారత్ గళాన్ని గట్టిగా వినిపించారు. ఇది ఓ రకంగా చెప్పాలంటే హెహబాజ్‌కు సూటిగా తగిలివుంటుంది. ఉగ్రవాదానికి సంబంధించిన మొత్తం వ్యవస్థను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడం, ఉగ్రవాదుల నియామకం, తీవ్రవాద భావజాలం వైపు మళ్లించడం, వారికి సురక్షిత స్థావరాలు కల్పించడం వంటి అన్ని అంశాలపై దేశాలు కలిసి పనిచేయాలని సూచించారు. 2025లో జరిగిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో మోడీ తాజా వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్.. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని సైనిక చర్య చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉగ్రవాదంపై భారత్ వైఖరిని మోడీ మరోసారి స్పష్టం చేశారు. మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టుల్లో దేశాల మధ్య సహకారం అవసరమని మోడీ అన్నారు. అయితే ఇలాంటి ప్రాజెక్టులు ఇతర దేశాల సార్వభౌమ భూభాగాన్ని గౌరవించేలా ఉండాలని స్పష్టం చేశారు. బిష్కెక్‌లో జరిగిన ఈ సమావేశానికి మోడీ, షెహబాజ్ షరీఫ్‌తో పాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో, కజకిస్థాన్ అధ్యక్షుడు కాసిమ్–జోమార్ట్ టోకయేవ్, ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్, తజికిస్థాన్ అధ్యక్షుడు ఎమోమాలి రహ్మాన్ తదితరులు హాజరయ్యారు.పరస్పర విశ్వాసం, స్నేహం, పొరుగు దేశాలతో సత్సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు వివిధ రంగాల్లో పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యాలు. 2001లో చైనా, రష్యా, కజకిస్థాన్, కిర్గిజిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్ దేశాలతో ఈ సంస్థ ఏర్పడింది. 2017లో భారత్, పాకిస్థాన్ పూర్తిస్థాయి సభ్యదేశాలుగా చేరాయి. 2023లో ఇరాన్, 2024లో బెలారస్ సభ్యదేశాలుగా చేరాయి.ఈ సదస్సు ద్వారా భారత్ ఎప్పటికప్పుడు ఉగ్రవాదంపై హెచ్చరిస్తూనే ఉంది. ఉగ్రవాదం ప్రపంచాన్ని తుడిచిపెట్టే మహమ్మారి అని కూడా హెచ్చరించారు. పాక్ ఇలాంటి నీతలకు లొంగి వైఖరి మార్చుకుం టుందని అనుకోవడం పొరపాటు. అక్కడ ఉగ్రవాదులు ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నారు. అందువల్ల పాక్‌ను ఎన్నిసార్లు హెచ్చరించినా మార్పు రాదు.

# ఆర్టీసీ నైట్ సర్వీసులు ప్రారంభం




హైదరాబాద్,సెప్టెంబర్2: హైదరాబాద్ జంటనగరాల పరిధిలో నైట్ టైమ్ రవాణా సౌకర్యం కోసం ఇబ్బందులు పడుతున్న వారికి తెలంగాణ స్టేట్ రోడ్డు రవాణా సంస్థ శుభవార్త చెప్పింది. నైట్ డ్యూటీలు చేసే ప్రైవేట్ ఎంప్లాయిస్, ఐటీ కంపెనీల్లో నైట్ షిఫ్ట్‌లకు వెళ్లే టెక్కీలు, సివిల్ వర్క్స్ చేసుకునే వేలాది మంది ఇకపై ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టుతో కష్టాలు,డబ్బులు ఖర్చు చేసుకునే బాధను తగ్గించింది. ఇప్పటి వరకు పగటి పూట మాత్రమే ఆర్టీసీ బస్సులు నడిచేవి.. కాని ఇప్పుడు రాత్రి వేళల్లో కూడా ఆర్టీసీ బస్సులు నడుపుతోంది. నైట్ 11 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు నగరంలోని ప్రధానంగా 6 రూట్లలో ఈ సౌకర్యాన్ని కొనసాగిస్తోంది.హైదరాబాద్ ఐటీ కారిడార్‌తో పాటు రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో రాత్రి వేళల్లో ఆర్టీసీ బస్సులు నడుపుతోంది తెలంగా స్టేట్ రోడ్డు రవాణా సంస్థ. ప్రయాణికులకు రవాణా కష్టాలు ఉండకూడదనే మంచి ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకుంది. మంగళవారం రాత్రి నుంచి ఈ సర్వీసులను కొనసాగిస్తోంది. మొత్తం 15 బస్సులతో ఈ సేవలను ప్రారంభించినట్లు గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.శ్రీధర్ తెలిపారు. నగరంలోని ప్రధాన మార్గాలను, ఎక్కువ మంది ప్రయాణికులకు సౌకర్యంగా ఉండే రూట్లను కలుపుతూ ఈ నైట్ సర్వీసులను నడుపుతున్నారు. 1. కోఠి నుంచి పటాన్‌చెరు ,అబిడ్స్, లక్డీకాపూల్, కొండాపూర్ వరకు రూట్ నంబర్ 222ూ పేరుతో ప్రతి 45 నిమిషాలకు ఒక ట్రిప్ నడుపుతుంది. ఇక 2. రూట్ అఫ్జల్‌గంజ్ నుంచి జదీూ, పటాన్‌చెరు, కోఠి, ఖూఎదీ, మియాపూర్ మీదుగా 218 నంబర్‌తో బస్సులు అందుబాటులో ఉంటాయి. ఇక 3. సికింద్రాబాద్ నుంచి పటాన్‌చెరు , ప్యారడైజ్, కూకట్‌పల్లి, హైటెక్ సిటీ మీదుగా 219 నంబర్‌తో మరో సర్వీసు నైట్ టైమ్‌లో బస్సు సౌకర్యం ఉంది. 4. హైదరాబాద్ శివారు ప్రాంతంగా ఉన్న హయత్‌నగర్ నుంచి సికింద్రాబాద్ వరకు ఎల్‌బీ నగర్, నాగోల్, తార్నాక కలుపుకుంటూ 290ఖ సర్వీసు ఏర్పాటు చేసింది. దీంతో పాటు బాచుపల్లి నుంచి వేవ్‌రాక్ ,ఐటీ క్యాంపస్‌ల మీదుగా 195ఔ నంబర్ తో ఓ సర్వీసు అందుబాటులో ఉంది. కొండాపూర్ నుంచి సికింద్రాబాద్ వరకు 10ఎ నంబర్ సర్వీసు నడుస్తోంది. ప్రస్తుతం నడుస్తున్న ఆరు రూట్లతో పాటు డిమాండ్‌ను బట్టి బస్సుల సంఖ్యను పెంచుతామని అధికారులు ప్రకటించారు. గతంలో 'నైట్ రైడర్స్' పేరుతో ఆర్టీసీ ఇలాంటి సర్వీసులను నడిపినప్పటికీ ప్రయాణించే వారి సంఖ్య తక్కువగా ఉండటంతో వాటిని ఆపేసింది. ఇప్పుడు సిటీలో నైట్ షిఫ్టుల్లో పనిచేసే ఉద్యోగులు, ముఖ్యంగా ఐటీ, హాస్పిటాలిటీ రంగాల సిబ్బంది, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ సర్వీసులను మళ్లీ ప్రారంభించారు. ఈ నైట్ బస్సులు రాత్రి వేళల్లో ప్రయాణించే వారికి సురక్షితమైన, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు అధికారులు. ఈ సర్వీసులకు సంబంధించిన మరింత సమాచారం కోసం 99592 26160 నంబర్‌లో సంప్రదించవచ్చని టీజీఎస్ఆర్టీసీ సూచించింది.

# స్థానిక ఎన్నికల్లో ఉనికి కోసం ఆరాటం

### జగన్‌పై మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి విమర్శలు



కర్నూలు,సెప్టెంబర్2:వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కోసం గొడ్డలి పార్టీ ఆరాట పడుతోందని విమర్శించారు. వైసీపీ ఏ రోజు ప్రజల సమస్యలపై ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. బుధవారం కర్నూలు జిల్లాల్లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ముందస్తు ఆలోచనతో ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో ప్రజా సంక్షేమం కోసం ఏమి చేశారో చెప్పే దమ్ము ఉందా అని బీసీ జనార్దన్ రెడ్డి నిలదీశారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి తో పట్టిసీమను పూర్తి చేసి ఆదుకున్నారని తెలిపారు. పులివెందులకు కూడా నీరు ఇచ్చిన ఘనత చంద్రబాబుదని చెప్పుకొచ్చారు.

36 నీటి ప్రాధాన్య ప్రాజెక్టులకు నీరు ఇస్తున్నామని వెల్లడిం చారు. ఏపీలో డ్రిప్ ఇరిగేషన్ లేకుండా చేసింది జగన్ మోహన్ రెడ్డినే అని విమర్శించారు. వైసీపీ నేతలు దొంగ దీక్షలు, ధర్నాలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి అన్నారు.

ప్రజలకు, రైతులకు ఏ విధంగా నీరు ఇవ్వాలో అధికారులతో తాము సమీక్షలు చేస్తున్నామని తెలిపారు. తలకిందులు చేసిన కూడా గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదన్నారు. కేసీ కెనాల్‌కు నీరు ఎప్పుడు విడుదల చేస్తామో త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు. వైసీపీ లాగా సెట్టింగ్‌లు వేసి తాము డ్రామాలు చేయమని బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు.

# బావిలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు..

### తీవ్ర భయాందోళనకు గురైన ప్రయాణికులు

హైదరాబాద్,సెప్టెంబర్2 కరీంనగర్ జిల్లాలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. కరీంనగర్ నుంచి హుస్నాబాద్‌కు ప్రయాణికులతో వెళ్తున్న బస్సు చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ శివారులో అదుపుతప్పి వ్యవసాయ బావిపైకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో బస్సులో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఊహించని ఘటనతో పలువురు కేకలు వేయడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.సుందరగిరి శివారులోకి బస్సు చేరుకున్న సమయంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. బస్సు ముందు భాగంలోని టైర్ వ్యవసాయ బావిలోకి వెళ్లింది. దీంతో బస్సు మరింత ముందుకు వెళ్లకుండా ఆగిపోయింది. బావి వద్ద బస్సు ఆగిపోవడంతో అందులో ప్రయాణిస్తున్నవారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారకపోవడంతో ప్రయాణికులు చివరకు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనలో బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైంది. ప్రమాదం జరిగిన వెంటనే ప్రయాణికులు బస్సు నుంచి బయటకు వచ్చేందుకు ప్రయత్నించారు. స్థానికులు కూడా అక్కడికి చేరుకుని పరిస్థితిని గమనించారు. అదృష్టవశాత్తూ బస్సు పూర్తిగా బావిలోకి పడకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కరీంనగర్ నుంచి హుస్నాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు సాధారణంగా ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా అదుపు తప్పడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. బస్సు వ్యవసాయ బావి అంచుకు చేరుకోవడంతో ప్రయాణికుల్లో ఆందోళన మరింత పెరిగింది. ముందు టైర్ బావిలోకి వెళ్లడంతో ఏం జరుగుతుందోనని వారు భయపడిపోయారు. అయితే డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో బస్సు పూర్తిగా బావిలోకి జారిపోకుండా నిలిచిపోయిందని స్థానికులు తెలిపారు. ప్రమాదంలో స్వల్ప గాయాలతో ప్రయాణికులు బయటపడటంతో కుటుంబ సభ్యులు కూడా ఊపిరిపీల్చుకున్నారు. ఘటనకు సంబంధించిన సమాచారం స్థానికంగా కలకలం రేపింది.

# మరో పదిమంది నకిలీ వైద్యుల పట్టివేత

### వివిధ ప్రాంతాల్లో దాడి చేసి పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్,సెప్టెంబర్ 2 అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మరి కొదరు నకిలీ డాక్టర్లను పట్టుకున్నారు. అర్హత లేకపోయినా డాక్టర్ల అవతారమెత్తి క్లినిక్‌లు నడుపుతున్న 10 మంది ఫేక్ డాక్టర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్ టీమ్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఈ మెరుపు దాడుల వివరాలను కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటి రెడ్డి వెల్లడించారు. మేడ్చల్ – మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని పలు ప్రాంతాల్లో నకిలీ క్లినిక్‌ల దందా విచ్చలవిడిగా సాగుతోందన్న పక్కా సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. పేట్ బషీరాబాద్, మేడ్చల్, జగద్గిరిగుట్ట, సూరారం, పటాన్ చెరు, ఆర్‌సీ పురం తదితర పోలీసు స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో దాడులు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 10 నకిలీ క్లినిక్‌లను సీజ్ చేశారు. కేవలం టెన్త్, ఇంటర్, బీకామ్ వంటి చదువులు మాత్రమే చదివిన ఈ కేటుగాళ్లు, ఎలాంటి కనీస మెడికల్ నాలెడ్జ్ లేదా గుర్తింపు పొందిన డిగ్రీలు లేకుండానే క్లినిక్‌లు తెరిచి ప్రాక్టీస్ చేస్తున్నారని విచారణలో తేలింది.ఎలాంటి అర్హత లేకున్నా క్లినిక్‌లలో ఏకంగా బెడ్లు ఏర్పాటు చేసి, అమాయక రోగులకు, చిన్నపిల్లలకు సైతం వైద్యం అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో వచ్చే పేషెంట్లకు ఎడాపెడా సెలైన్లు, ఐవీ ఫ్లూయిడ్స్ ఎక్కిస్తూ ప్రాణాలపైకి తెస్తున్నారని పోలీసులు తెలిపారు. దాడుల సమయంలో ఈ క్లినిక్‌ల నుంచి పెద్ద ఎత్తున బీపీ మిషన్లు, స్టెతస్కోప్‌లు, గ్లూకోజ్ టెస్టింగ్ మిషన్లు, సిరంజీలతో పాటు భారీగా గడువు తీరిన ఔషధాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటి రెడ్డి మాట్లాడుతూ.. నకిలీ డాక్టర్ల వల్ల రోగుల ప్రాణాలకు తీవ్రమైన ముప్పు ఉందన్నారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే వారిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చికిత్స కోసం వెళ్లే ముందు సదరు వైద్యులకు సరైన మెడికల్ సర్టిఫికేషన్లు, అర్హతలు ఉన్నాయో లేదో చూసుకోవాలని సూచించారు. మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎలాంటి అర్హత లేని వ్యక్తులు క్లినిక్‌లు నడుపుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే స్థానిక పోలీసులకు గానీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు గానీ సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఉబర్‌లో భారీ లేఆఫ్స్.. 3,300 ఉద్యోగాలు కట్..




ప్రముఖ రైడ్ హైలింగ్ కంపెనీ ఉబర్ భారీ స్థాయిలో ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా తమ ఉద్యోగుల్లో సుమారు 3,300 మందిని తొలగించనున్నట్లు ప్రకటించింది. ఇది కంపెనీ మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 10 శాతానికి సమానం. మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థాగత నిర్మాణాన్ని సరళీకరించడం, భవిష్యత్ వ్యాపారాలపై పెట్టుబడులను పెంచడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది (ఖఎవతీ శ్రీఘఎశీటటం 2026).గత ఏడాది చివరి నాటికి ఉబర్‌లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 34,000 మంది ఉద్యోగులు ఉన్నారు. తాజా లేఆఫ్స్‌తో ఉద్యోగుల సంఖ్య 30 వేల కంటే దిగువకు చేరనుంది. 2021లో కంపెనీ ఉద్యోగుల సంఖ్య ఏ స్థాయిలో ఉందో దాదాపు అదే స్థాయికి ఇప్పుడు చేరనుంది. కోవిడ్ మహమ్మారి తర్వాత ఉబర్ చేపడుతున్న అతిపెద్ద ఉద్యోగాల కోత ఇదే. 2020 మేలో కరోనా కారణంగా రైడ్ హైలింగ్ డిమాండ్ కుప్పకూలడంతో కంపెనీ సుమారు 6,700 ఉద్యోగాలను తొలగించింది ఈ పునర్వ్యవస్థీకరణలో భాగంగా కంపెనీలోని మేనేజర్ల సంఖ్యను 20 శాతం తగ్గించనున్నారు (ఖఎవతీ ఝఋఝస్త్రవతీ శ్రీఘఎశీటటం). అయితే వీరందరూ ఉద్యోగాలు కోల్పోతారని కాదు. కొంతమంది మేనేజర్లను మేనేజ్‌మెంట్ బాధ్యతల నుంచి తొలగించి వేరే పాత్రల్లోకి మార్చనున్నారు. ఉద్యోగాల కోత మాత్రం మేనేజర్లకే పరిమితం కాకుండా ఇతర ఉద్యోగులపైనా ప్రభావం చూపనుంది. సంస్థను మరింత సరళంగా, వేగంగా మార్చడమే తాజా పునర్వ్యవస్థీకరణ లక్ష్యమని ఉబెర్ సీఈవో దారా ఖోస్రోషాహి తెలిపారు.

# జీఎస్‌టీ వసూళ్లు రూ.2 లక్షల కోట్లు




న్యూఢిల్లీ: ఈ ఏడాది ఆగస్టులో వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) స్థూల వసూళు వార్షిక ప్రాతిపదికన 14.8 శాతం వృద్ధితో దాదాపు రూ.2 లక్షల కోట్లకు చేరాయి. దేశీయ కార్యకలాపాలు, దిగుమతుల జోరు ఇందుకు దోహదపడింది. కేంద్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన డేటా ప్రకారం.. ఆగస్టులో దేశీయ కార్యకలాపాలపై జీఎస్‌టీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 9.3 శాతం పెరిగి రూ.1.37 లక్షల కోట్లకు చేరగా... దిగుమతులపై పన్ను రాబడి 29 శాతం వృద్ధితో రూ.62,604 కోట్లకు చేరుకుంది. దీంతో, జీఎ?సటీ స్థూల ఆదాయం రూ.1,99,853 కోట్లుగా నమోదైంది. అందులో సెంట్రల్ జీఎస్‌టీ వాటా రూ.38,413 కోట్లు, స్టేట్ జీఎస్‌టీ వాటా రూ.46,316 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్‌టీ రాబడి రూ.1.15 లక్షల కోట్లుగా ఉంది. ఆగస్టులో జీఎ?సటీ రిఫండ్లు 68 శాతం పెరిగి రూ.31,795 కోట్లకు పెరిగాయి. దాంతో జీఎస్‌టీ నికర ఆదాయం రూ.1.68 లక్షల కోట్లుగా నమోదైంది.తెలంగాణ జీఎస్‌టీ రాబడిలో 17% వృద్ధి: ఈ ఆగస్టులో తెలంగాణ జీఎస్‌టీ రాబడి (ఐజీఎస్‌టీ సెటిల్‌మెంట్ అనంతరం) వార్షిక ప్రాతిపదికన 17 శాతం వృద్ధితో రూ.4,550 కోట్లకు చేరింది. గత ఏడాదిలో ఇదే నెలకు ఆదాయం రూ.3,875 కోట్లుగా ఉంది.

# ఆటోకి ఆగస్టు కిక్..



న్యూఢిల్లీ: దేశీయంగా ఆగస్టు నెలలో ప్యాసింజర్ కార్ల విక్రయాలు 35 శాతం వృద్ధి చెంది 4.5 లక్షల యూనిట్లుగా నమోదయ్యాయి. మారుతి సుజుకీ, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా అమ్మకాల్లో వృద్ధి ఇందుకు దోహదపడింది. గత ఏడాది జీఎ?సటీ రేటు తగ్గింపు, ఆదాయ పన్ను ప్రయోజనం, రెపో రెటు తగ్గింపు ద్వారా వచ్చిన ఊపుతో ఆటోమోటివ్ పరిశ్రమ ప్రయోజనం పొందుతూనే ఉందని, ఇప్పుడు ఆశావాదంతో పండగ సీజన్‌లోకి ప్రవేశిస్తోందని మారుతి సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (మార్కెటింగ్, సేల్స్) పార్థో బెనర్జీ పేర్కొన్నారు.

# 99 శాతం మంది పీలుస్తున్నది కాలుష్యపు గాలినే.. అధ్యయనంలో వెల్లడి..

వాయు కాలుష్యం ప్రపంచవ్యాప్తంగా ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారుతోంది. ముఖ్యంగా గాలిలోని అత్యంత సూక్ష్మమైన కాలుష్య కణాలు శరీరంలోని వివిధ అవయవాలపై ప్రభావం చూపడంతో పాటు క్యాన్సర్ ముప్పును కూడా పెంచుతున్నట్లు తాజా అధ్యయనం వెల్లడించింది. ప్రపంచ జనాభాలో దాదాపు 99 శాతం మంది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన గాలి నాణ్యత ప్రమాణాలను మించిన కాలుష్యానికి గురవుతున్నట్లు పరిశోధకులు తెలిపారు. 2000 నుంచి 2020 మధ్య కాలంలో ప్రపంచంలోని 952 ప్రాంతాల్లో నమోదైన క్యాన్సర్ భారాన్ని, సాధారణ వాయు కాలుష్య కారకాలకు దీర్ఘకాలికంగా గురికావడంతో ఉన్న సంబంధాన్ని అధ్యయనం చేశారు. మొత్తం 10.9 కోట్ల క్యాన్సర్ కేసులను పరిశీలించిన ఈ పరిశోధనలో పీఎం2.5 ప్రధాన పాత్ర పోషిస్తున్న కాలుష్య కారకంగా గుర్తించారు. ఈ అధ్యయన ఫలితాలు నేచర్ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

**పెరిగిన క్యాన్సర్ ముప్పు..**

2.5 మైక్రాన్ల కంటే తక్కువ పరిమాణం కలిగిన సూక్ష్మ కణాలను పీఎం2.5గా పిలుస్తారు. ఇవి చాలా చిన్నగా ఉండటంతో శ్వాస ద్వారా శరీరంలోకి సులభంగా ప్రవేశిస్తాయి. అధ్యయనం ప్రకారం 2000-2020 మధ్య నమోదైన మొత్తం క్యాన్సర్ కేసుల్లో సుమారు 88.2 లక్షల కేసులకు పీఎం2.5 కాలుష్యం కారణమై ఉంటుందని అంచనా వేశారు. ప్రతి క్యూబిక్ మీటర్ గాలిలో పీఎం2.5 స్థాయి 10 మైక్రోగ్రాములు పెరిగినప్పుడు క్యాన్సర్ వచ్చే ప్రమాదం 17.9 శాతం పెరిగినట్లు అధ్యయనంలో గుర్తించారు. అదే స్థాయిలో పీఎం2.5కు గురికావడం వల్ల కిడ్నీ క్యాన్సర్ ప్రమాదం 17.9 శాతం, మూత్రాశయ క్యాన్సర్ ప్రమాదం 21.1 శాతం అధికంగా ఉన్నట్లు తేలింది. పీఎం2.5 ప్రభావం కేవలం శ్వాసకోశ వ్యవస్థకే పరిమితం కాదని పరిశోధకులు తెలిపారు. థైరాయిడ్, అన్నవాహిక, పెద్దపేగు, మలద్వారం, రొమ్ము వంటి ఇతర భాగాలకు సంబంధించిన క్యాన్సర్లతోనూ ఈ కాలుష్యానికి సంబంధం ఉన్నట్లు అధ్యయనం సూచించింది.

**నివారణే ముఖ్యం..**

పీఎం2.5 కాలుష్యం తొలగించగలిగితే లేదా దానికి గురికావడాన్ని గణనీయంగా తగ్గించగలిగితే శ్వాసనాళం, బ్రాంకైటిస్, ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసుల్లో సుమారు 17.9 శాతం వరకు నివారించవచ్చని అధ్యయనం అంచనా వేసింది. ముఖ్యంగా ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు పీఎం2.5 ఒక ప్రధాన కారణమనే విషయాన్ని ఈ ఫలితాలు మరింత బలపరుస్తున్నాయి. అదేవిధంగా, ఇతర వాయు కాలుష్య కారకాల ప్రభావాన్ని కూడా పరిశోధకులు పరిశీలించారు. ప్రతి క్యూబిక్ మీటర్‌కు 10 మైక్రోగ్రాముల చొప్పున పీఎం2.5, ఓజోన్, నైట్రోజన్ డయాక్సైడ్ స్థాయిలు పెరిగినప్పుడు క్యాన్సర్ ప్రమాదం వరుసగా 16 శాతం, 4.23 శాతం, 11.7 శాతం పెరిగినట్లు గుర్తించారు. 2000 నుంచి 2020 మధ్య నైట్రోజన్ డయాక్సైడ్ కాలుష్యానికి సంబంధించి సుమారు 66.7 లక్షల క్యాన్సర్ కేసులు నమోదైనట్లు అధ్యయనం అంచనా వేసింది. ఓజోన్ కాలుష్యానికి సంబంధించి సుమారు 26 లక్షల కేసులు ఉన్నట్లు వెల్లడించింది. ఎక్కువ రకాల క్యాన్సర్ల విషయంలో



పురుషులతో పోలిస్తే మహిళలు ఈ కాలుష్య ప్రభావానికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు.

**తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాల్లోనే అధికం..**

ప్రపంచవ్యాప్తంగా తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాల్లో వాయు కాలుష్యానికి గురికావడం ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనం పేర్కొంది. ప్రపంచ జనాభాలో దాదాపు 99 శాతం మంది ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన గాలి నాణ్యత మార్గదర్శకాలను మించిన కాలుష్య స్థాయిలను పీలుస్తున్నారని పరిశోధకులు తెలిపారు. పీఎం2.5 కణాలు చాలా చిన్న పరిమాణంలో ఉండటం వల్ల శరీరంలోకి లోతుగా ప్రవేశించి అనేక జీవక్రియలపై ప్రభావం చూపే అవకాశం ఉందని పరిశోధకులు వివరించారు. శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్ పెరగడం, డీఎన్‌ఏ దెబ్బతినడం, రోగనిరోధక వ్యవస్థ పనితీరులో మార్పులు వంటి ప్రక్రియల ద్వారా ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉందని తెలిపారు. వాయు కాలుష్యం శరీరంలోని దాదాపు ప్రతి అవయవ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అధ్యయనం పేర్కొంది. ఫలితాలను ప్రపంచవ్యాప్తంగా వర్తింపజేయడానికి అవకాశం ఉందని పరిశోధకులు తెలిపారు.

# నిద్రలేమి సమస్యకు మెగ్నీషియం లేదా మెలటోనిన్.. ఏది చక్కగా పనిచేస్తుంది..

నిద్ర సరిగా లేకపోవడం రోజువారీ జీవనశైలిపై మాత్రమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యం పైనా ప్రభావం చూపుతుంది. నిద్రలేమి సమస్యలను ఎదుర్కొంటున్నవారు మెగ్నీషియం, మెలటోనిన్ వంటి సప్లిమెంట్ల వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే ఈ రెండూ ఒకే విధంగా పనిచేయవు. నిద్ర సమస్యకు కారణం శరీరంలో ఉన్న లోపాలు, నిద్ర సమయం వంటి అంశాలను బట్టి వీటి ప్రయోజనం మారుతుంది. శరీరానికి అవసరమైన ముఖ్యమైన ఖనిజాల్లో మెగ్నీషియం ఒకటి. ఇది 300కు పైగా జీవరసాయన ప్రక్రియల్లో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా నాడీ వ్యవస్థ పనితీరును ప్రభావితం చేయడంతోపాటు, నిద్ర, విశ్రాంతికి సహాయపడే గాబా (+ూదీూ) అనే న్యూరోట్రాన్స్‌మిటర్ నియంత్రణలోనూ భాగస్వామ్యం వహిస్తుంది.

మెగ్నీషియం తగ్గితే..శరీరంలో మెగ్నీషియం స్థాయిలు తక్కువగా ఉన్నవారికి దీని సప్లిమెంటేషన్ కొంత ప్రయోజనం కలిగిస్తుంది. ముఖ్యంగా వయసు పెరిగే కొద్దీ నిద్ర సమస్యలు ఎదుర్కొనే వృద్ధులు, ఒత్తిడి కారణంగా నిద్ర సరిగా పట్టని వారు మెగ్నీషియం ద్వారా ప్రయోజనం పొందే అవకాశం ఉంటుంది. ఇది కండరాల ఒత్తిడిని, శరీరంలోని టెన్షన్‌ను తగ్గించి విశ్రాంతికి సహాయపడుతుంది. మరోవైపు, మెలటోనిన్ అనేది మెదడు సహజంగా ఉత్పత్తి చేసే హార్మోన్. సాధారణంగా నిద్రపోయే సమయం దగ్గరపడినప్పుడు దీని ఉత్పత్తి పెరుగుతుంది. శరీరంలోని అంతర్గత జీవ గడియారాన్ని నియంత్రించడంలో మెలటోనిన్ కీలక పాత్ర పోషిస్తుంది. శరీరానికి నిద్ర సమయం వచ్చిందనే సంకేతాన్ని అందించడం ద్వారా నిద్రలోకి వెళ్లేందుకు సహాయపడుతుంది. జెట్ లాగ్ కారణంగా నిద్ర సమయం మారిపోయినవారికి మెలటోనిన్ ఉపయోగపడే అవకాశం ఉంటుంది. అలాగే షిఫ్ట్ ఉద్యోగులు, నిద్ర సమయం ఆలస్యంగా మారిపోయినవారు, శరీరంలోని సహజ నిద్ర-మెళకువ చక్రంలో మార్పులు వచ్చినవారికి కూడా ఇది ఉపయోగకరంగా ఉంటుంది.

పనితీరు భిన్నం..మెగ్నీషియం, మెలటోనిన్ రెండూ




నిద్రకు సహాయపడినా వాటి పనితీరు భిన్నంగా ఉంటుంది. మెగ్నీషియం ప్రధానంగా శరీరం, కండరాలు విశ్రాంతి పొందేందుకు, నాడీ వ్యవస్థలోని కొన్ని ప్రక్రియలను నియంత్రించేందుకు సహాయపడుతుంది. మెలటోనిన్ మాత్రం శరీరానికి నిద్రపోయే సమయం వచ్చిందనే సంకేతాన్ని అందించడం ద్వారా నిద్ర చక్రాన్ని సరిచేయడంలో సహాయపడుతుంది. నిద్రపట్టకపోవడానికి ప్రధాన కారణం శరీరం లేదా మనసు రిలాక్స్ కాకపోవడం అయితే మెగ్నీషియం కొంత ఉపయోగపడుతుంది.

# ట్రెక్కింగ్‌కు వెళ్లేవారు ముందుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి.. ఎందుకంటే..?

పర్వత ప్రాంతాల్లో ట్రెక్కింగ్‌కు వెళ్లడం ఉత్సాహాన్ని కలిగించే అనుభవమే. అయితే ఎత్తైన ప్రాంతాల్లో ట్రెక్కింగ్ చేయడానికి శారీరకంగా ఫిట్‌గా ఉండటం ఒక్కటే సరిపోదు. రెగ్యులర్‌గా వ్యాయామం చేయడం, బరువులు ఎత్తడం, మంచి స్టామినా ఉండటం వల్ల శరీరం తక్కువ ఆక్సిజన్ ఉన్న ఎత్తైన ప్రాంతాలకు సులభంగా అలవాటు పడుతుందని చెప్పలేం. అందుకే హై ఆల్టిట్యూడ్ ట్రెక్కింగ్‌కు వెళ్లే ముందు ఆరోగ్య పరిస్థితిని ఒకసారి అంచనా వేయడం ముఖ్యం. ఎత్తు పెరిగే కొద్దీ వాతావరణ పీడనం తగ్గుతుంది. దీంతో ప్రతి శ్వాసలో శరీరానికి అందే ఆక్సిజన్ పరిమాణం తగ్గుతుంది. ఫలితంగా ఊపిరితిత్తులు, గుండెతోపాటు ఇతర అవయవాలపై అదనపు ఒత్తిడి పడుతుంది. ముఖ్యంగా ఎత్తుకు శరీరం సరిగ్గా అలవాటు పడకముందే వేగంగా పైకి ఎక్కితే ఆల్టిట్యూడ్ సిక్‌నెస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

**శరీరం తట్టుకుంటుందా..**

శారీరక ఫిట్‌నెస్, శరీరం ఎత్తైన ప్రాంతాలకు తట్టుకునే సామర్థ్యం రెండూ వేర్వేరు అంశాలు. క్రమం తప్పకుండా పరుగెత్తే వ్యక్తికి కూడా సరైన అక్లైమటైజేషన్ లేకుండా ఎత్తైన ప్రాంతాలకు వెళ్తే అనారోగ్య సమస్యలు వస్తాయి. సాధారణంగా సుమారు 2,450 మీటర్లకు పైగా ఎత్తులో నిద్రించే, ఆ ఎత్తుకు ఇంకా అలవాటు పడని ఎవరికైనా ఆల్టిట్యూడ్ ఇల్‌నెస్ వచ్చే అవకాశం ఉంటుంది.



దీనిని ముందుగానే కచ్చితంగా అంచనా వేసే ఒకే ఒక్క సాధారణ పరీక్ష కూడా లేదు. గతంలో ఎత్తైన ప్రాంతాలకు వెళ్లినప్పుడు శరీరం ఎలా స్పందించింది, ఎంత వేగంగా ఎత్తుకు చేరుకుంటున్నారు అనే అంశాలు కూడా ముఖ్యమైన సూచికలుగా ఉంటాయి. అందుకే ట్రెక్కింగ్‌కు ముందు చేసే హెల్త్ చెకప్‌ను కేవలం ఫిట్‌నెస్ సర్టిఫికెట్ గా కాకుండా ఆరోగ్యపరమైన ప్రమాదాలను గుర్తించే ఒక ముందస్తు పరిశీలనగా చూడాలి. వయసు, గత వైద్య చరిత్ర, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, ఫిట్‌నెస్ స్థాయి, వెళ్లబోయే ప్రాంతం ఎంత ఎత్తులో ఉంది వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన పరీక్షలను నిర్ణయించాలి.

**ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉన్నాయా..**

ముందుగా ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని పరిశీలించడం ముఖ్యం. ముఖ్యంగా ఆస్తమా, దీర్ఘకాలిక దగ్గు, గతంలో క్షయవ్యాధి వచ్చిన చరిత్ర, ధూమపానం అలవాటు, స్లీప్ అప్నియా లేదా కారణం తెలియని శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉన్నవారు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరాన్ని బట్టి ఆక్సిజన్ శాచురేషన్ పరీక్షతో పాటు పూర్తి శ్వాసకోశ ఆరోగ్య చరిత్రను పరిశీలించుకోవాలి. కొందరికి స్పైరోమెట్రీ వంటి పరీక్షలు కూడా అవసరమవుతాయి. ఇన్హేలర్లను క్రమం తప్పకుండా ఉపయోగించే వారు వాటిని సరైన విధంగా ఎలా ఉపయోగించాలో తెలుసుకోవడంతో పాటు, ట్రెక్కింగ్ సమయంలో అవసరమైన మందులను తమ వెంట తీసుకెళ్లాలి. ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణిస్తే ఏం చేయాలనే దానిపై ముందుగానే ఒక ప్రణాళిక కూడా సిద్ధంగా ఉంచుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. రక్తహీనత కూడా ట్రెక్కింగ్‌కు ముందు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశమే. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉంటే శరీరంలోని కణజాలాలకు ఆక్సిజన్‌ను చేరవేసే సామర్థ్యం తగ్గుతుంది. దీంతో ఎక్కువ శారీరక శ్రమ చేయాల్సి వచ్చినప్పుడు అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. వ్యక్తిగత ఆరోగ్య చరిత్రను బట్టి వైద్యులు కంప్లీట్ బ్లడ్ కౌంట్ వంటి పరీక్షలను సూచిస్తూ ఉంటారు.




# రజనీ అభిమానులకు పండగ

**అక్టోబర్ 15న జైలర్-2 విడుదల**

సూర్ స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'జైలర్ 2'. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా 'జైలర్' సాధించిన ఘన విజయం తర్వాత సీక్వెల్‌పై అంచనాలు మరింత పెరిగాయి. అయితే గత కొద్ది రోజులుగా సినిమా విడుదలపై సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. 'జైలర్ 2'కు సంబంధించి ఇటీవల చిత్రబృందం నుంచి పెద్దగా ప్రమోషనల్ అప్‌డేట్స్ రావడం లేదు. దీంతో సినిమా అనుకున్న తేదీకి విడుదల కాకపోవచ్చనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. రిలీజ్ డేట్ మారే అవకాశం ఉందంటూ అభిమానుల్లో కూడా కొంత గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చి ఈ ప్రచారానికి చెక్ పెట్టారు. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారమే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. 2026 అక్టోబర్ 15న 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని చిత్రబృందం మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో సినిమా వాయిదా పడుతుందనే వార్తలకు తెరపడినట్లైంది.



# కృష్ణదేవరాయలుగా కిచ్చా సుదీప్

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఆయన నటిస్తున్న తాజా చారిత్రాత్మక చిత్రం 'దేవరాయ'టైటిల్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో సుదీప్ ప్రసిద్ధ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల పాత్రలో కనిపించనున్నారు. 'కన్నడ రాజ్య రామ రమణ.. మూడు రాయరా గండ.. ఆంధ్ర భోజ.. శ్రీకృష్ణదేవరాయ' అనే పవర్‌ఫుల్ బిరుదులతో ఈ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో సుదీప్ కిచ్చా 'దేవరాయ'గా వెండితెరపై అలరించనున్నారు. ఈ పాన్-ఇండియా మూవీని అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తుండగా, సినిమాను 2027 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సుదీప్ పుట్టినరోజు

కానుకగా విడుదలైన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు.

# సంకల్ప సాధకుడు పవన్

**తమ్ముడికి అన్న చిరు బర్త్‌డే విషెస్**



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ఆయనకు సోషల్ మీడియా వేదికగా జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. పవన్ కల్యాణ్‌ను 'సంకల్ప సాధకుడు' అంటూ సంబోధిస్తూ చిరంజీవి రాసిన భావోద్వేగ లేఖ నెట్టింట ప్రస్తుతం వైరల్‌గా మారింది. తమ్ముడు పవన్‌లో చిన్నప్పటి నుంచే నిబద్ధత, ప్రజలకు మంచి చేయాలనే తపన తాను చూస్తున్నానని చిరంజీవి పేర్కొన్నారు. కుటుంబంపై ఎంత ప్రేమ చూపిస్తారో, తనను నమ్మిన ప్రజల పట్ల కూడా పవన్ అంతే వాత్సల్యం చూపుతారని కొనియాడారు. ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాల అభివృద్ధి, గిరిజన ప్రాంతాల అభ్యున్నతి,

పర్యావరణ పరిరక్షణ కోసం పవన్ అంకితభావంతో పనిచేస్తున్న తీరు తనలో ఎంతో గర్వాన్ని కలిగిస్తోందని చిరు తెలిపారు. పిఠాపురం ప్రజలకు ఒక ప్రజాప్రతినిధిలా కాకుండా కుటుంబ సభ్యుడిగా అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. పవన్ కల్యాణ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ, ప్రజలందరూ మెచ్చే నాయకుడిగా తన లక్ష్యాలను సాధించాలని శ్రీ ఆంజనేయ స్వామిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొంటూ 'ఇట్లు మీ అన్నయ్య చిరంజీవి' అంటూ ఆప్యాయంగా బర్త్‌డే విషెస్ అందజేశారు.

# ఓటిటిలోకి పళ్ల బురుసు

సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం పళ్ళబురుసు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు పరిమితమైంది. ఇప్పుడీ సినిమా నెలరోజుల్లోపే సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఉదయ్ చౌహాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలంగాణ గ్రామీణ కథగా రూపొందింది. కథేంటంటే..: తెలంగాణలోని ఓ పల్లెటూరిలో ఉండే ఒంటరి వృద్ధుడు శంభు (సుధాకర్ రెడ్డి). పంటినొప్పితో ఆస్పత్రికి వెళ్లగా.. డాక్టర్ చికిత్స చేసి, కొన్ని మందులు రాసిస్తుంది. అలాగే పళ్ళు నొప్పి రాకుండా ఉండేందుకు వేపపుల్లతో కాకుండా

టూత్ బ్రష్ వాడాలని చెబుతుంది. దీంతో ఆ పళ్ళ బురుసు (టూత్ బ్రష్) కొనిమ్మని తన కొడుకు తిరుపతి (మురళీధర్ గౌడ్)ని అడుగుతాడు. కానీ, ఆ కొడుకు వ్యక్తిగత సమస్యల్లో పడి తన తండ్రి మాటని నిర్లక్ష్యం చేస్తాడు. అది శంభుకి కోపాన్ని తెప్పిస్తుంది. సరిగ్గా అదే సమయంలో అతని కొడుకు తనని ఆహ్వానించకుండా మనవరాలి పెళ్లి జరిపించడంతో అవమాన భారంతో రగిలిపోతాడు. దీంతో పళ్ళ బురుసు కొనివ్వలేదన్న సాకుతో కొడుకుపై కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతాడు శంభు. ఇక అక్కడి నుంచి ఆ వివాదం జిల్లా కోర్టుకు చేరుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనేది కథ.




# పవన్‌కు ప్రత్యే ఫొటోతో బన్నీ శుభాకాంక్షలు



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కెరీర్ ఆరంభం నాటి క్లాసిక్, స్టైలిష్ లుక్‌తో కూడిన ఒక వింటేజ్ పోస్టర్‌ను ఆయన సోషల్ మీడియాలో పంచుకున్నారు. 90ల నాటి సినిమా స్టిల్లా అన్నట్లుగా ఉన్న ఈ క్రేజీ ఫొటో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతోంది. ఈ పోస్టర్‌లో పవన్ కల్యాణ్ ఒత్తుగా ఉన్న కర్లీ హెయిర్, షార్ప్ లుక్ మరియు బ్లాక్ టీ-షర్ట్‌తో సరికొత్త స్టైలిష్ వైబ్స్‌లో ఆకట్టుకుంటున్నారు. ఈ ప్రత్యేకమైన ట్రిబ్యూట్ పోస్టర్ ద్వారా అల్లు అర్జున్ తన బాబాయ్ పవన్ కల్యాణ్‌పై ఉన్న ప్రేమను, అభిమానాన్ని చాటుకున్నారు. మెగా అభిమానులు సైతం ఈ ఫొటోను సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున షేర్ చేస్తూ పవన్‌కు బర్త్‌డే విషెస్ తెలియజేస్తున్నారు.